Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, జనవరి 16, 2025 | సంపుటి - 20 | సంచిక 106 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

- పుణ్యస్నానాల కోసం భారీగా తరలివస్తున్న భక్తులు
- ఒక్కరోజే మూడున్నర కోట్ల మంది పుణ్యస్నానాలు


2



ప్రయాగ్‌రాజ్ : ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా ప్రారంబ ్మైన 'మహా కుంభమేళా'కు భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంతో భక్తులు భారీగా తరలిచ్చారు. మంగళవారం మకర సంక్రాంతి పురస్కరించుకుని వివిధ అఖాడాల నుంచి వేలాదిగా వచ్చిన సాధువులు తొలి పుణ్య స్నానాలు ఆచరించారు. తెల్లవారుజామునే 3 గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో పుణ్యస్నానాలు ప్రారంభమయ్యాయి. నేడు ఒక్కరోజే దాదాపు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళా సమయంలో పుణ్యస్నానాలకు ప్రత్యేక స్థానముంది. పెద్ద సంఖ్యలో వివిధ అఖాడాల నుంచి సాధువులు తరలి వచ్చి సామూహిక స్నానాలు ఆచరిస్తారు.

## 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు
- భారత్ తరపున విదేశాంగా మంత్రి జైశంకర్ హాజర్
- టెక్ దిగ్గజాలు సైతం హాజరవుతున్నట్లు సమాచారం



2

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార మార్పిడి కార్యక్రమం సులువుగా సాగేలా బైటెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అమెరికా అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.



## నౌకాదళం మరింత బలోపేతం

### అత్యాధునిక అస్త్రాల జోడింపు

### యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ

ముంబయి : భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. 2లో



## కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో సీఎం


### కుటుంబ సమేతంగా వచ్చిన రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ : ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా హాజ రయ్యారు. గురు, శుక్రవారం రెండ్రోజుల పాటు ఢిల్లీలోనే ఉంటారు. అనంతరం విదేశీ పర్యటనకు బయలుదేరి వెళతారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలపై వారితో చర్చించనున్నట్లు సమాచారం. 2లో

## విద్యామండలి కీలక ప్రకటన విడుదల

- టీజీ ఎప్‌సెట్ పరీక్షలకు తేదీలు ఖరారు,
- మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు



2

హైదరాబాద్ : తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది.

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ


- ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో నేతల భేటీ
- రాహుల్ పర్యటన, పార్టీ పదవులపైనా చర్చ
- వివరాలు వెల్లడించిన పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ : తెలంగాణలో రాహుల్ పర్యటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్ర నేతలతో చర్చించారు. పార్టీ పటిష్టత తదితర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నర పాటు వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. 2లో

## మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి

- రామమందిర నిర్మాణం రోజే నిజమైన స్వాంత్ర్యం అంటారా
- కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంతో రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ : అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్యాన్ని పొందిందని ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన 2లో

## తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్




హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయ్యారు. 2లో

## కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

### సెమీ కండక్టర్ల ఉత్పత్తిపై అశ్వినీ వైష్ణవ్‌తో చర్చ



2

న్యూఢిల్లీ : ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణకు సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ

## కెటిఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

### క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం

### మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి

మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. 2లో




న్యూఢిల్లీ : కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వ్లగ్గ÷ ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని.. మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

# నౌకాదళం మరింత బలోపేతం

తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

## 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

వీరే కాకుండా అనేకమంది దేశవిదేశాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్‌లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్‌ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు.

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

కేవలం కుంభమేళా సమయంలోనే వారు దర్శనమిస్తారు. ఈ క్రమంలోనే మంగళవారం ఒంటినిండా భస్మాన్ని పూసుకుని ఈటెలు, త్రిశూలాలు చేతపట్టుకుని డమరుక నాదాల నడుమ వేలమంది నాగ సాధువులు ఊరేగింపుగా పుణ్యస్నానాలకు తరలివచ్చారు. తొలుత పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శంభు పంచాయతీ అటల్ అఖాడాకు చెందిన సాధువులు స్నానమాచరించారు. మహా కుంభమేళాలో 13 అఖాడాలు పాల్గొంటున్నాయి. మరోవైపు.. హెలికాప్టర్ల ద్వారా భక్తులపై పూలవర్షం కురిపించారు. మకర సంక్రాంతి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించిన సాధువులు, భక్తులకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలు విజయవంతం గా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న యంత్రాంగానికి కృతజ్ఞతలు చెప్పారు. అయితే, మహా కుంభమేళా ఏర్పాట్లపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పెదవి విరిచారు. భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామని ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని విమర్శించారు. తాగునీరు, ఆహారం, వసతి వంటి కనీస సౌకర్యాల కోసం భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

## విద్యామండలి కీలక ప్రకటన విడుదల

బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

## కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఇకపోతే మరో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కూడా మంత్రి కలిశారు. పలు అంశాలపై ఇద్దరు చర్చించారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

### కేజ్రీవాల్ ఇడి విచారణకు కేంద్రం అనుమతి

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బుధవారం అనుమతి ఇచ్చింది. అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా ఇడి విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజ్రీవాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇఅ మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న అఃఎ కూడా రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ఇఅ ప్రాసిక్యూట్ చేయబోతోంది.

## కెటిఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1ఏ) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరపు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

## మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి

కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. దీనికి ఇందిరాభవన్ గా నామకరణం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ధ్వజమెత్తారు. 'దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి మా రాజ్యాంగ సిద్ధాంతం, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. 1947లో దేశానికి స్వాతంత్య్రం రాలేదంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ దేశ ప్రజలందరినీ అవమానించారు. బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులందరినీ ఆయన కించపరిచారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు వినడం ఆపాలి' అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తుచేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిని ఆపగలిగేది తమ పార్టీ మాత్రమేనని అన్నారు. తమ పోరాటంలో న్యాయం ఉందని, దాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ తీరుపైనా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల సమయానికి మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. దానికి సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ఈసీ నిరాకరిస్తోంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ఈసీ బాధ్యత. మన ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. అనంతరం నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం కాంగ్రెస్ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుందని పేర్కొన్నారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభమైంది. బుధవారం ఉదయం పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామాకరణం చేశారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కెఎస్ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్య్రం 1947లో రాలేదని, రామ్ మందిర్ నిర్మాణం జరిగినప్పుడే వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారని, దేశంలో రెండు భావజాలాలు ఉన్నాయని, అందులో ఒకటి రాజ్యాంగబద్ధమైన భావజాలం తమదని, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ భావజాలంలో పెద్ద, చిన్న కులాలు, తర తమ బేధాలు ఉండవని, రాజ్యాంగంలో అదే రాసి ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్‌లో పూర్తిగా కేంద్రీకృతమైన విధానాలు, నిర్ణయాలు ఉంటాయన్నారు. మోహన్ భగవత్ రాజ్యాంగం చెల్లుబాటు కాదని చెబుతున్నారని, బ్రిటీష్ మీద జరిగిన పోరాటాన్ని గుర్తించడం లేదని విమర్శించారు. వారికి త్రివర్ణ పతాకంపై గౌరవం లేదని, రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ భావజాలం ఇవాల్టిదో.. నిన్నటిదో కాదని.. వేల సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏళ్లుగా మా ఐడియాలజీ కొనసాగుతూ వచ్చిందని అన్నారు. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా.. అని ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారేనని.. బీజేపీకి లొంగిపోయేవారు కాదని అన్నారు. ఈ భవంతి బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారని, ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ పిలుపిచ్చారు. ఆ తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం పార్టీ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది అన్నారు.. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుంది అని రాహుల్ గాంధీ వెల్లడించారు.

## ఇండియా కూటమిలో మొదలైన లుకలుకలు

### పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి ఒప్పందం

### తరవాత ఎవరిదారి వారిదే అన్న అఖిలేశ్

### అదే తీరులో వ్యాఖ్యానించిన ఎన్సీపి నేత శరద్ పవార్

న్యూఢిల్లీ : దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేయడంపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ తామంతా లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని కోరుకున్నామని.. అందుకే కూటమిని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కానీ దిల్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీకి, కాంగ్రెస్‌కు మధ్య పోటీలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడించడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. దిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు. భాజపాను ఓడించడమే తమ లక్ష్యమన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఎన్సీపీ నేత శరద్‌పవార్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి పొత్తు అని స్పష్టంచేశారు. రానున్న ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేసే అవకాశం ఉందని ప్రతిపక్ష 'ఎంవీయే' కూటమిలోని శివసేన (యూబీటీ) ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలోనే ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ స్థాయి ఎన్నికల్లో పోటీకే 'ఇండియా' కూటమి ఏర్పడిందని.. అసెంబ్లీ, స్థానిక ఎన్నికల గురించి తాము ఎప్పుడూ చర్చించలేదని పేర్కొన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే.. అరవింద్ కేజ్రీవాల్ కు కూటమి పార్టీలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమి ఏర్పడినప్పుడు దేశ సమస్యలు, జాతీయ స్థాయి ఎన్నికల గురించి మాత్రమే చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర ఎన్నికలు ప్రస్తావనకు రాలేదు' అని ముంబయిలో శరద్ పవార్ మీడియాతో మాట్లాడారు. ముంబయి స్థానిక ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలా? లేదా విడివిడిగానే బరిలోకి దిగాలా? అనేది నిర్ణయించేందుకు 8-10 రోజుల్లో ఎంవీయే పార్టీలు సమావేశమవుతాయని చెప్పారు. కూటమిలో తమ మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌కు ఎన్సీపీ(ఎస్పీ) మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ చెప్పడాన్ని పవార్ తోసిపుచ్చారు. విపక్షాలన్నీ కలిసి కేజ్రీవాల్‌కు సాయం చేయాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. మహారాష్ట్రలో శరద్ పవార్ భిన్నమైన రాజకీయాలు చేశారని.. అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంతో వాటికి తెర పడినట్లయ్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీన్ని శరద్ పవార్ కొట్టిపారేశారు. హోంమంత్రి పదవి మర్యాదను కొనసాగించాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం

అలాగే పలువురు కేంద్ర మంత్రులను సీఎం కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి వారితో మాట్లాడనున్నారు. కేంద్రమంత్రులను కలిసే సమయంలో సీఎం వెంట ఆయా శాఖల రాష్ట్ర మంత్రులు ఉంటారు. అనంతరం గురువారం రాత్రి ఢిల్లీ నుంచి సింగపూర్ పర్యటనకు రేవంత్ రెడ్డి వెళతారు. సింగపూర్‌కు చేరుకున్న తర్వాత రేవంత్ బృందం శుక్రవారం అక్కడ జరిగే బిజినెస్ మీట్‌లో పాల్గొంటారు. పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అవుతారు.

## తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్

1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్ పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలందించారు. 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు.

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ

కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ సభ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు' ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారుపై ఢిల్లీలో కేసీ వేణుగోపాల్ తో రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు చర్చించారు. ఢిల్లీలోని కేసి వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై చర్చించారు. సంస్థాగత అంశాలతో పాటు, శాఖల వారీగా పనితీరుపై సమీక్ష చేపట్టారు. కేసీ వేణు గోపాల్ మంత్రులతో ముఖాముఖి భేటీలు నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో సూర్యాపేట లేదా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. 'సంవిధాన్ బచావో' ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఈ నెలాఖరు కల్లా నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా.. పీసీసీ కార్యవర్గం ఏర్పాటు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే నిజమైన కార్యకర్తలకే జిల్లా కాంగ్రెస్ కమిటీ' (డీసీసీ) అధ్యక్ష పదవులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు ప్రతిపాదించి, సిఫార్సు చేసే వారికే ప్రాధాన్యతనిచ్చి, వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వనుంది అధిష్ఠానం. వచ్చే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా సమిష్టిగా సన్నద్ధం కావాలని నిర్దేశర చేశారన్నారు. మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులు పై అధిష్ఠానం, ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

## కేరళ విపత్తులపై సర్కార్ కీలక నిర్ణయం



కేరళ : కేరళలోని వయనాడ్‌లో గతేడాది సంభవించిన ఘోరవిపత్తు ఘటనపై పినరయి విజయన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో గల్లంతైన వారిని మృతులుగా ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో విపత్తులో గల్లంతైన వారి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని, పరిహారం అందించేందుకు సహాయపడుతుందని అభిప్రాయపడింది. మిస్ అయిన వ్యక్తుల జాబితాను పరిశీలించేందుకు రెవెన్యూ శాఖ అధికారులతో సహా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ కమిటీ విపత్తులో తప్పిపోయిన వారి జాబితాను తయారు చేసి పరిశీలన కోసం జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిస్తుంది. డీడీఎంఏ ఆ జాబితాను పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీకి పంపితే.. అక్కడి నుంచి ఆ జాబితా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ జాబితాలో పేర్లు ఉన్నవారిని ప్రభుత్వం మృతులుగా ప్రకటించి.. వారి బంధువులకు పరిహారం అందిస్తుంది. కాగా, గతేడాది జులై 30న వయనాడ్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకు పోయాయి. ఈ ఘటనలో సుమారు 263 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. మరో 35 మంది మిస్సయ్యారు.

# ధర్మపురిలో సబ్ ట్రెజరీ కార్యాలయం ఏర్పాటుకు కృషి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, జనవరి 15, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురిలో సబ్ ట్రెజరీ కార్యాలయం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ను కలిసి ధర్మపురిలో సబ్ ట్రెజరీ కార్యాలయం కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పి ఆర్ టి యు టి ఎస్ 2025 డైరీ ని అందజేసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి, బుగ్గారం, వెలగటూరు, ఎండపల్లి, బీర్పూర్ మండలాల ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రజల సౌకర్యార్థం ధర్మపురిలో సబ్ ట్రెజరీ కార్యాలయం కొరకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ప్రతిపాదనలు పంపిస్తానని, అదే విధంగా జగిత్యాల్ జిల్లా పరిషత్ లో పెండింగ్ లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల



జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్ మరియు లోన్ల బకాయిలు దాదాపు 11 కోట్ల రూపాయలు ఇప్పిస్తానని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలైన మూత్రశాలలు తాగునీరు కొరకు ప్రతిపాదనలు పంపించాలని వారు కోరారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సంఘనబట్ల దినేష్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు దత్తాత్రి, గణేష్, శివప్రసాద్, కిరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు, ప్రకృతి సహకారంతో కైట్ ఫెస్టివల్ విజయవంతం

## - సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు మాదిరి ప్రిథ్వీ రాజ్

**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** పఠాన్ చేరు మైత్రి మైదానంలో కైటెస్ ఫెస్టివల్ ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాతంగుల పండుగ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకృతి సహకరించడం, అటు వీక్షకులు ఉత్సాహంగా పాల్గొనడం వల్ల గతం కంటే భిన్నంగా ఈసారి కైట్స్ ఫెస్టివల్ విజయవంతమైందని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ పతంగుల పండగలో పాల్గొనడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పతంగులు ఎగరవేసేందుకు ప్రకృతి కూడా ఎంతగానో సహకరించిందని ఆయన అన్నారు. మకర రాశిలో ప్రవేశించిన సూర్యుడు ప్రజలందరిపై చల్లని చూపును ప్రసరించాలని ఆయన కోరారు. దక్షిణాయనం పూర్తయ్యి ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభం అయిందన్నారు. మకర సంక్రాంతితో ప్రారంభమైన ఉత్తరాయణ పుణ్యకాలంలో



అందరికీ శుభాలు జరగాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో పండగలను ఇదే ఉత్సాహంతో నిర్వహించుకుందామని ఆయన అన్నారు. అందుకు తగిన శక్తిని ప్రసాదించాలని ఆ సూర్య భగవానుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

# వయనాడ్ విపత్తుపై కేరళ సర్కార్ కీలక నిర్ణయం



కేరళలోని వయనాడ్‌లో గతేడాది సంభవించిన ఘోరవిపత్తు ఘటనపై పినరయి విజయన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో గల్లంతైన వారిని మృతులుగా ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో విపత్తులో గల్లంతైన వారి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని, పరిహారం అందించేందుకు సహాయపడుతుందని అభిప్రాయపడింది. మిస్ అయిన వ్యక్తుల జాబితాను పరిశీలించేందుకు రెవెన్యూ శాఖ అధికారులతో సహా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ కమిటీ విపత్తులో తప్పిపోయిన వారి జాబితాను తయారు చేసి పరిశీలన కోసం జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిస్తుంది. డీడీఎమ్ఏ ఆ జాబితాను పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీకి పంపితే.. అక్కడి నుంచి ఆ జాబితా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ జాబితాలో పేర్లు ఉన్నవారిని ప్రభుత్వం మృతులుగా ప్రకటించి.. వారి బంధువులకు పరిహారం అందిస్తుంది. కాగా, గతేడాది జులై 30న వయనాడ్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ ఘటనలో సుమారు 263 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. మరో 35 మంది మిస్సయ్యారు.

# క్యాన్సర్ నుంచి బయటపడ్డాను.. వేల్స్ యువరాణి కేట్ కీలక ప్రకటన

బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కీలక ప్రకటన చేశారు. తాను క్యాన్సర్ నుంచి బయటపడ్డట్లు వెల్లడించారు. ఈ మేరకు ఇన్ స్టా వేదికగా పోస్టు పెట్టారు. ఇప్పుడు చాలా ఉపశమనంగా ఉందని, ఇక నుంచి పూర్తిగా కోలుకోవడం పైనే దృష్టిసారించినట్లు తెలిపారు. అయితే సాధారణ స్థితికి రావడానికి ఇంకాస్త సమయం పడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు విలియమ్‌తో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులను పరామర్శించారు. గతేడాది చికిత్స సమయంలో ఆసుపత్రి సిబ్బంది తనను చాలా బాగా చూసుకున్నట్లు కేట్ మిడిల్టన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికలపై జుకర్‌బర్గ్ కామెంట్.. భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ




**న్యూఢిల్లీ:** భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తూక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు. మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

# దల్లేవాల్‌కు మద్దతుగా 111 మంది పంజాబీ రైతుల నిరాహార దీక్ష

**న్యూఢిల్లీ:** పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్.. గత 50 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. హర్యానాలోని ఖనౌరి బోర్డర్ సమీపంలో ఆ 70 ఏళ్ల వృద్ధ రైతు దీక్ష చేస్తున్నాడు. ఆ రైతుకు తోడుగా ఇప్పుడు మరో 111 మంది పంజాబీ రైతులు ఆమరణ దీక్షకు పూనుకున్నారు. నల్ల దుస్తులు ధరించి ఇవాళ నిరసనకు దిగారు. రైతుల చేపడుతున్న ఆమరణ దీక్షను అడ్డుకునేందుకు హర్యానా బోర్డర్ సమీపంలో భారీగా పోలీసుల్ని మోహరించారు. దల్లేవాల్ ఆమరణ దీక్ష నేటితో 51వ రోజుకు చేరుకున్నది. ఆయన కేవలం నీళ్లు సేవిస్తూ ఇన్నాళ్లు గడిపారు. ఇప్పుడు నీళ్లు తాగడం కూడా ఇబ్బందిగా మారినట్లు పంజాబీ రైతులు పేర్కొన్నారు. అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దల్లేవాల్ ఏమీ తినడం లేదని ఇటీవల రైతులు తెలిపారు. సీనియర్ రైతు దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు డాక్టర్లుచెప్పారు. అతని కీటోన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మజిల్ మాస్ కూడా పడిపోయినట్లు వెల్లడించారు. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల నుంచి 111 మంది రైతులు కొత్తగా ఆమరణ దీక్షకు దిగినట్లు రైతు నేత అభిమన్యు కోహర్ తెలిపారు. దల్లేవాల్ కన్నా ముందే తమ ప్రాణాలు బలి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ రైతులు చెప్పారు.

# పట్టణ అభివృద్ధికి సహకరించండి



**ధర్మపురి, జనవరి 15, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణ స్థానిక సమస్యలపై కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని బుధవారం పట్టణ బీజేపీ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి దేవాలయ అభివృద్ధికి, మరియు గోదావరిలో మురికి నీరు కలవకుండా ఉండడానికి కేంద్రం ద్వారా నిధులు ఇప్పించాలని కోరుతూ ధర్మపురి అభివృద్ధికి పాటుపడాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ బీజేపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిర్మందాస్ సత్యనారాయణ, బాకీ రాజేష్, సంగి మాధవ్ పిల్లర్ల సురేందర్, బాకీఅనిల్, కషెట్టి హరీష్, సోంశెట్టి శివసాయి,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్‌కు గడువు పెంపు మార్చి 31 - 2025

## - జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్) లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ( ఎల్ ఆర్ ఎస్ ) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31 , 2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే నగర పాలక సంస్థ కార్యాలయం లోని పట్టణ ప్రణాళికా విభాగంలో సంప్రదించాలని కమీషనర్ (ఎఫ్ ఎ సి), పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన డాక్యుమెంట్ లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14 శాతం మొత్తాన్ని రుసుంగా చెల్లిస్తే సరిపోతుందని అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు.. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మంథనిలో లక్ష్మీ దేవర బోనాల జాతర

## - భారీ ఎత్తున బోనాలు సమర్పించిన మహిళలు



**మంథని.జనవరి.15.(ది క్రైమ్ న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు బోయిన్ పేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు.బంతి పూలతో దేవాలయం చుట్టూ అలంకరించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లక్ష్మీదేవికి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనం ఎత్తి మొక్కులు చెల్లించారు.లక్ష్మీ దేవర పట్నాలు వేసి అమ్మవారి బండారిని తీసుకొని ముడుపులు చెల్లించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున నిర్వహించే ఈ లక్ష్మీ దేవర బోనాల జాతరకు వేలాదిమంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా అమ్మవారి అండ తప్పకుండా ఉంటుందని అడిగిన వరాలు ఇచ్చే మహాలక్ష్మి దేవిగా అభయమిస్తుందని అన్నారు. ఈ జాతరలో ముదిరాజ్ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి బిర్యానీ హొటల్‌లో గొడవపడ్డ వారిపై కేసు నమోదు

**జమ్మికుంట జనవరి 15 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట ఆర్టీ బిర్యాని, హొటల్ నందు జరిగిన గొడవలో గాను అందులో గొడవపడ్డ ఆబాది జమ్మికుంట కి చెందిన సాదువ కుమార్, సాదువ పవన్, సాదువ జగదీష్ హుజరాబాద్‌కి చెందిన అన్నపురెడ్డి క్రాంతి ఆర్టీ బిర్యానీ యజమాని అయిన దాసరపు తిరుపతి అతని



మిత్రులైన కమలాపూర్ మండలం గుండేడు జనగాం రాజ్ కుమార్, పేరవైన కుమార్, బోలవేన నరేష్, కన్నె అజయ్ అనువారు హొటల్లో గొడవపడి కొట్టుకోగా వారి పైన కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.

## సంపాదకీయం

# సంక్రాంతి పండగంటే.. పందాలేనా..!

సంక్రాంతి క్రమంగా కళావిహీనం అవుతుందా అన్న ఆందోళన కలుగుతోంది. పందాలు, తాగుడు, జూదాలు ఇవే సంక్రాంతి అన్నట్లుగా పండగలు సాగుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఏటా వివిధ రకాల పందాలు యధావిధిగా సాగాయి. కోడి పందాలు,జూదాలు సాగాయి. మద్యం ఏరులై పారింది. తెలంగాణ లో సైతం మద్యం ఏరులై పారింది. మటన్ చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఏటేటా సంక్రాంతికి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కోళ్లు, గొర్లు, మేకల పెంపకం తగ్గడంతో పాటు ఉత్పత్తి తగ్గుతూ వస్తోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. పంటలు, జంతువుల పెంపకంపై ఆసక్తి తగ్గుతోంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూస్తున్నారు. అలా కాకుండా సొంతంగా వ్యాప్యారం చేసుకోవాలన్న స్పృహ కోల్పోతున్నారు. దీంతో తినేవారు ఎక్కువై..ఉత్పత్తి చేసే వారు తగ్గుతున్నారు. ఈ రంగంలో ఉపాధికి అవకాశాలు ఉన్నా..యువత దృష్టి సారించడం లేదు. ఇదిలావుంటే ప్రజల్లో మాత్రం సంక్రాంతి జోష్ తగ్గలేదు. ప్రతి ఒక్కరూ గ్రామాలకు తరలారు. దీంతో తెలుగు పల్లెలు సందడిగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. సొంతవాహనాలు రోడ్డెక్కాయి. అయినా రైల్కు, బస్సుల్లో చోటు దొరకలేదు. ప్రైవేట్ వాహనాదారులు బాగా సంపాదించారు. సంక్రాంతి తెలుగువారి పెద్ద పండగ. పండగ సందడితో ప్లలెలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. సంక్రాంతి అంటే రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగి మంటలు, పిండి వంటలు సందడిగా కనిపించింది. సంక్రాంతి పండగ సంప్రదాయ కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, గ్రామీణ క్రీడలకు నెలవు. ఇటువంటి సరదాల పండగలో వేల కోట్ల రూపాయలు చేతులు మారే భయంకర జూదం ఏటికేడు కొత్త పుంతలు తొక్కుతూ స్థిరపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి జూదాలతో కలగలపి ఉన్న కోడిపందాలకు పాలకులు అండదండగా నిలవడం,పలువురు ప్రత్యక్షంగా పాల్గొనడం, నిర్వహించడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా గోదావరి జిల్లాల్లో ఇది అధికంగా కనిపిస్తోంది. కోర్టు ఆర్డర్లు, పోలీస్ ఆంక్షలు ఏవీ పనిచేయడం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఆనవాయితీ మరింత జోరుగా కొనసాగడం ఆవేదనకు గురి చేస్తుంది. కోర్టు ఆదేశాలు, చట్టాలు, పోలీస్ నిఘా ఇవేవీ భారీ జూదానికి అడ్డు కాకపోవడం ఆశ్చర్య పరుస్తున్నది. సంక్రాంతి అనగానే స్ఫురణకు వచ్చేవి కోడి పందేలు. అక్కడక్కడ ఎడ్ల, పొట్టేళ్ల, గుర్రాల ఇత్యాది పందేలూ నిర్వహిస్తారు. సంప్రదాయాల పేరిట నిర్వహించే ఈ పందేల కేంద్రంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలే ప్రధానంగా నిలుస్తు న్నాయి. చీట్ల పేక, గుండాట దగ్గర నుంచి అత్యాధునిక కేసినో వరకు జూద క్రీడలదే హవా. రెండు మూడు రోజుల్లో కోట్లు కొల్లగొట్టడానికి అవకాశం ఉండడంతో ఏటా వీటిపై నిర్వాహకులకు అధిక మక్కువ చూపుతున్నారు. ఈయేడు కూడా యధావిధిగానే ఇలాంటివన్నీ సాగాయి. కోడి పందేలనగానే టక్కున గుర్తుకొచ్చేవి గోదావరి జిల్లాలు. కోడి పందేలకు రాజధానిగా భీమవరం విరాజిల్లుతుండగా ఆ సంప్రదా యాన్ని మరోమారు ఈ యేడు కూడా కొనసాగించారు. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఇలాంటి పందాలను తెరచాటుగా నడిపించాయి. ఎక్కడో మారుమూలన రహస్యంగా జరిగే పందేలు రానురాను జాతీయ, రాష్ట్ర రహదారుల మీదికొచ్చేశాయి. కొన్ని చోట్ల నగర, పట్టణ నడుబొడ్డున ఎలాంటి భయం లేకుండా పందేలు నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే బరులు క్రికెట్ స్టేడియాలను తలపింపజేసాయి. పెద్ద హీరోల సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లకు ఎంత మాత్రం తీసిపోవడం లేదు. సినిమా సెట్టింగ్‌లను మించిన వైభోగం కోడి పందేల బరుల వద్ద కనిపించిది. ఎకరాలకు ఎకరాల్లో నిర్వహించే పందేల వీక్షకుల కోసం గ్యాలరీలు, ఎల్ఇడి స్క్రీన్లు, రాత్రిపూట పందేల నిర్వహణ కోసం మిరుమిట్లు గొల్పే ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసారు. పందెం రాయుళ్ల సౌకర్యార్ధం జిఎస్‌టి, ఇడి, ఐటి వంటి ఇబ్బందుల్లేకుండా స్పాట్ క్యాష్ విధానం, బ్లాక్ మనీ చెలామణి వంటి సదుపాయాలు పుష్కలంగా అమల్లోకి వచ్చాయి. ఎక్కడెక్కడి నుంచో ఈ పందాలను చూసి సరదా తీర్చుకునే వారు సైతం సొంత వాహనాలు వేసుకుని ఆయా ప్రాంతాల్లో తిష్టవేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ ముందస్తు ఒప్పందాలు యధావిదిగానే సాగాయి. హోటళ్లు నిండిపోయాయి. పూర్తిగా వ్యాపారాం సజావుగా సాగింది. ఇదంతా కోట్లల్లో ఉంటుందంటే నమ్మగలమా అని అనుమానాలు కలుగుతున్నాయి. పందాలలొ పాల్గొనే వారు ఆస్తుల తనఖా, బంగారు ఆభరణాల తాకట్టు సౌలభ్యం కూడా అందుబాటులోకి రావడం మరో పరాకాష్ట. ఇంత యధేచ్ఛగా జూదం బరితెగించినా, ఏటా దీని విస్తృతి పెరుగుతున్నా అడ్డుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన జూదం విలువెంతో వెలకలట్టడం కష్టమే. రూ. ఐదారు వేల కోట్లకు పైమాటేనన్నది ఆరి తేరిన కన్‌స్టలెన్సీల, ఆన్‌లైన్ బెట్టింగ్ ఏజెన్సీల మాట. ఆ అంచనా కూడా తక్కువేనని, అంతకు నాలుగైదు రెట్లని చెప్పేవారూ కూడా ఉన్నారు.సంక్రాంతి జూదంలో ఆస్తులు, డబ్బు పోగొట్టుకొని అప్పుల పాలైన, వీధిన పడ్డ కుటుంబాలనేకం ఏటా కనబుడుతున్నా వారిలో పరివర్తన రావడం లేదు. జూదంతోనే ఆగట్లేదు. మద్యం వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతుంది. ఈ ముసుగులో అక్రమ, నాసిరకం మద్యం విచ్చలవిడిగా ఏరులై పారింది. సారాపై నిషేధం ఉన్నా కాపుసారా కోడి పందేల బరులను ముంచెత్తింది. జూదాలకు తోడు మందు, ఉక్క లేనిదే బరులవద్ద అడుగు పడలేదు. జిల్లాలు, రాష్ట్రాలు దాటి కార్లలో సైతం వచ్చి కోడి పందేల్లో పాల్గొంటున్నారంటే అది ఎంతకు దారితీస్తుందో అన్న భయాందోళనలు కూడా కనిపిస్తున్నాయి. జాక్ పాట్ తగులుతుందన్న ఆశ...ఒక వైపు, తక్కువ సమయంలో అధిక మొత్తం చేజిక్కించుకోవాలన్న దురాశ కారణంగా పందాలకు గిరాకీ పెరుగుతోంది. ఇటువంటి దారుణ పరిస్థితులను అడ్డుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు. సంక్రాంతి సందడి అంటే ఇదేనంటూ సాగేలా ముమ్ముందు రూఢి కానుంది.

# ఊరంతా సంక్రాంతి పండగా



### ఏటేటా మూడ్రోజుల పాటు పండగే పండగ

### ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంప్రదాయం

నిజామాబాద్ : ఆ ఊరిలో సంక్రాంతి సంబరాలు కలసికట్టుగా, ఏటేటా నిర్వహిస్తు న్నారు. ఎవరెక్కడ ఉన్నా తప్పకుండా సొంతూరుకు వచ్చి మూడ్రోజులు గడిపి పండగ చేసుకోవడం ఆనవాయితీగా చేసుకున్నారు. కన్న తల్లిని, జన్మభూమిని ఎప్పటికీ మరవద్దన్న ఆదర్శాన్ని ఆ గ్రామస్తులు పాటిస్తున్నారు. దేశ, విదేశాల్లో ఎక్కడున్నా ప్రతి సంక్రాంతికి స్వగ్రామానికి చేరుకొని అంతా కలిసి ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామానికి చెందిన వారంతా జన్మభూమి చారిటబుల్ ట్రస్ట్ పేరిట 12ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. మనుషుల మధ్య సంబంధాలు తెగిపోయి ప్రజలు తమ మూలాలు మర్చిపోతున్నారు. జన్మభూమిని, కన్న తల్లిదండ్రులను, చిన్ననాటి జ్ఞాపకాలను మర్చిపోవద్దనే ఉద్దేశ్యంతో జన్మభూమి ట్రస్ట్‌ను నెలకొల్పామని తెలిపారు. 12ఏళ్లుగా సంక్రాంతి సంబరాలను స్వగ్రామంలో చిన్ననాటి మిత్రుల మధ్య జరుపుకుంటున్నాం. దేశ, విదేశాల్లో ఉన్నవారంతా ఊరికి తరలివచ్చి పండగలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఏటా సంక్రాంతిని ఊరూరా పెద్దలు, పిన్నలు, మహిళలు అంతా కలిసి సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. ఈ యేడు కూడా అదే సంప్రదాయం కొనసాగించి, పల్లె వాతావరణాన్ని పరిమళింప చేశారు. గ్రామానికి చెందిన ఉద్యోగులు, గ్రామస్తులు కలిసి 2013 జనవరిలో జన్మభూమి చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ యువత, పిల్లలు గ్రామీణ ప్రాంత పండుగలు, సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగను సంబురంగా జరుపుకుంటున్నారు. మూడు రోజులపాటు స్వాగత తోరణాలు, డీజే పాటలతో ఊరంతా సందడిగా మారుతుంది. మంగళవారం సంక్రాంతి పండగను, బుధవారం కనుమ పండగను అందరం కలసి జరుపుకున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.. గ్రామానికి చెందిన వారు చాలామంది విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంకా కొందరు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ స్థిరపడ్డారు. ఎవరు ఎక్కడున్నా ఏడాదికి ఒకసారి సంక్రాంతికి సొంతఊరికి రావాలని నిర్ణయించుకున్నారు. 12 ఏండ్ల కింద ఈ నిర్ణయం తీసుకోగా ప్రతిఒక్కరూ విధిగా పండుగకు ముందు ఊరికి చేరుకుంటున్నారు. ఈ యేడు కూడా ఎక్కడెక్కడో ఉన్నవారంతా సంక్రాంతికి రెండు రోజుల ముందే గ్రామానికి చేరుకున్నారు. యోగక్షేమాలతు, పలకరింపులతో సరదాగా గడిపారు. ఏడాదంతా పనుల్లో తీరిక లేకుండా గడిపిన వారంతా బంధువులను, పాత మిత్రులను కలుసుకుని సంబరపడ్డారు. చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. పండుగ వేడుకల్లో భాగంగా వివిధ రకాల పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీ, తాడాట, కుర్చీలాట, పురుషులకు ఖోఖో, కబడ్డీ, రన్నింగ్, షటీల్ లాంటి పోటీలు పెట్టారు. కనుమ నాడు ఊరంతా ఒకదగ్గరే భోజనాలు చేపట్టారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.

# కనుమ వేడుకల్లో పశువులకు పూజలు

### మటన్, చికెన్ ధరలకు రెక్కలు

అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో కనుమ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. పాడి పంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటూ అన్నదాతలు గోవులకు పూజలు చేసారు. భోగి, సంకాంత్రిని సందడిగా చేసుకున్న ప్రజలు బుధవారం కనుమ హడావిడిలో ఉన్నారు. మందు, ముక్క వైపు పరుగులు పెట్టారు. దీంతో చికెన్, మటన్ షాపులకు రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారుజాము నుంచే చికెన్, మటన్ షాపుల వద్ద నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. దీంతో షాపులు పూర్తిగా రద్దీగా మారాయి. చికెన్, మటన్ షాపులతో పాటు ఫిష్ మార్కెట్స్ కూడా కిటకిటలాడుతున్నాయి. నాటు కోళ్లు, బాయిలర్ కోళ్ల కూడా భారీగా డిమాండ్ పెరిగింది. ప్రధానంగా నాటు కోళ్లను కొనుగోళ్లు చేసేందుకు నాన్ వెజ్ ప్రియులు ఆసక్తి చూపుతున్నారు. కేజీ రూ. 900 చెబుతున్నా కొనుగోళ్లు చేస్తున్నారు. మరోవైపు లైవ్ నాటు కోళ్లను కూడా అమ్ముతున్నారు. బాయిలర్ కోళ్ల మాంసాన్ని కేజీని రూ. 300 వరకూ వ్యాపారులు చెబుతున్నారు. అయినా వెనక్కి తగ్గేది లేదని కొనుగోలు చేస్తున్నారు. కనుమ పండగ సందర్భంగా నాటు కోళ్లు భారీగా అమ్ముడు పోతున్నాయని, దీంతో పూర్తిగా దొరకడం లేదని మాంసం ప్రియులు వాపోతున్నారు. పండగ వేళ చేపలు ధరలు కూడా భారీగా పెరిగాయి. వ్యాపారులు మార్కెట్లో కేజీ రూ. 200 చెబుతున్నారని జనం అంటున్నారు. రేట్లు ఘోరంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా వచ్చిన జనాన్ని చూసి పలు చోట్ల ఇప్పటికే హౌస్ ఫుల్ బోర్డు పెట్టేశారు. తాము అంచనా వేసుకుని తెచ్చుకున్న కోళ్లు ఇంత త్వరగా అయిపోతాయని తాము ఊహించలేదని చెబుతున్నారు. తమ వద్ద ఉన్న కోళ్లను అమ్మిన తర్వాత తామూ కూడా కనుమ పండగను ఆనందంగా జరుపుకుంటామని కొందరు షాపుల యజమానులు చెబుతున్నారు. రోవైపు మద్యం ప్రియుల రద్దీ కూడా భారీగా పెరిగింది. చికెన్, మటన్ కాంబోలో ఒక్క చుక్క మద్యం కోసం ఉవ్విళ్లూరుతున్నారు. దీంతో ఉదయం నుంచే మద్యం షాపులకు వెళుతున్నారు. భారీగా మద్యం షాపుల వద్ద క్యూ కట్టారు. దీంతో మద్యం షాపులు కూడా ఫుల్ రద్దీగా కనిపిస్తున్నాయి. ఈ ఒక్క రోజే భారీగా ఆదాయం వస్తుందని మద్యం షాపుల యజమానులు చెబుతున్నారు.

# హెల్మెట్ లేకుండా పెట్రోల్ పోసేందుకు నిరాకరణ

### పోల్ ఎక్కి కరెంట్ కట్ చేసిన విద్యుత్ లైన్‌మెన్

### ఫిర్యాదుతో చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ

న్యూఢిల్లీ : ఢిల్లీలోని ఓ ప్రెట్రోల్ బంక్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది. యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని ఓ పెట్రోల్ బంక్ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లేకపోతే పెట్రోల్ పోయొద్దనే (ఔనీ ఊ।పె।బి, ఔనీ ఖ।బిసనీ) నియమాన్ని పాటిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరా విభాగంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి పెట్రోల్ కోసం బంక్‌కు వచ్చాడు. అతడు హెల్మెట్ ధరించకపోవడంతో ఇంధనం నింపడానికి అక్కడి సిబ్బంది అంగీకరించలేదు. దాంతో అతడు సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. హెల్మెట్ లేకపోతే ఎవరికీ ఇంధనం ఇవ్వకూడదని జిల్లా మేజిస్ట్రేట్ నుంచి తమకు ఆదేశాలు వచ్చాయని చెప్పినా పట్టించుకోలేదు. ఆగ్రహంతో ఊగిపోతూ ఫ్యూయల్ పంప్‌నకు కరెంట్ సరఫరా అయ్యే స్తంభంపైకి ఎక్కి.. విద్యుత్ సరఫరాను ఆపేసి వెళ్లిపోయాడు. అతడి చర్యలకు ఆశ్యర్యపోయిన సిబ్బంది విద్యుత్ అధికారులను ఆశ్రయించడంతో దాదాపు 20 నిమిషాల తర్వాత వారు కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు. అనంతరం బంక్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. లైన్‌మెన్ విద్యుత్ స్తంభం ఎక్కి సరఫరాను నిలిపివేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అవడంతో అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ఫ్యూయల్ పోయొద్దని పెట్రోల్ బంక్ యజమానులను ఆదేశించింది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హోర్డింగ్‌లను ఏర్పాటుచేయాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పెట్రోల్ బంక్‌లలో దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు.


# మహారాష్ట్రలోని పుణె సిటీలో రోబోటిక్ డాగ్స్‌తో చేసిన మార్చ్‌పాస్ట్

న్యూఢిల్లీ : భారత 77వ సైనిక దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని పుణె సిటీలో నిర్వహించిన ఆర్మీ పరేడ్‌లో రోబోటిక్ డాగ్స్‌తో చేసిన మార్చ్‌పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. పుణెలోని బాంబే ఇంజినీరింగ్ గ్రూప్‌కు చెందిన పరేడ్ మైదానంలో ఈ మార్చ్ ఫాస్ట్ జరిగింది. భారత సైన్యానికి చెందిన ప్రత్యేక టీమ్ ఈ మార్చ్‌పాస్ట్ నిర్వహించింది. ఈ టీమ్‌లోని సైనికులు నాలుగు పాదాలతో కూడిన 8 రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేశారు. మార్చ్ ఫాస్ట్‌లో ఈ రోబోలు క్రమశిక్షణతో ముందుకు సాగుతుండగా వాటి వెనుకే సైనికులు నడిచారు. రోబోల నడక శైలి వీక్షకులను ఆకట్టుకుంది. నాలుగు పాదాలతో కూడిన ఈ రోబోలను భారత సైన్యం అత్యాధునిక సాంకేతికతతో తయారు చేయించింది. రక్షణ రంగ పరిశీలకులు వీటిని సాంకేతికతను సంతరించుకున్న కుక్కలు అని అంటున్నారు. ఈ రోబోలను ఢిల్లీకి చెందిన ఏరోఆర్క్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తయారు చేసింది. అందువల్ల వీటికి 'ఆర్కీవీ మ్యూల్' అని పేరుపెట్టారు. ఇప్పటివరకు ఏరోఆర్క్ కంపెనీ నుంచి భారత సైన్యం దాదాపు 100 రోబోలను కొనుగోలు చేసింది. ఈ రోబోలకు పెట్టిన పేరులోని అనే పదానికి సవివర అర్థం 'మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్'. ఈ రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేయవచ్చు. స్వయం ప్రతిపత్తితోనూ ఇవి పనిచేయగలవు. పెరీమీటర్లు, సైనిక పహారా, రసాయన సంబంధిత ప్రమాదాలు, బయోలాజికల్ దాడులు, న్యూక్లియర్ పదార్థాల పేలుళ్లు సంభవించినప్పుడు ఆర్కీవీ మ్యూల్ రోబోలను మోహరిస్తారు. బాంబులను నిర్వీర్యం చేసేందుకు సైతం వీటిని వినియోగిస్తారు. ఆర్కీవీ మ్యూల్ రోబోలో ప్రధానంగా ఐదు భాగాలు ఉన్నాయి. ఈ రోబోలోని కంప్యూట్ బాక్స్ అనే భాగం రోబోకు మెదడులా సాయం చేస్తుంది. ఈ రోబోలో ఒక బ్యాటరీ ఉంటుంది. దీన్ని ఒకసారి ఛార్జ్ చేస్తే రోబో 20 గంటలపాటు పనిచేస్తుంది. రోబో తల వెనుక భాగంలో సెన్సార్స్ ఉంటాయి. వీటి సాయంతో పరిసరాల్లో ఏమేం ఉన్నాయనేది రోబో చూస్తుంది. కాళ్ల సాయంతో రోబో నడకను సాగిస్తుంది. సెకనుకు 3 మీటర్ల వేగంతో ఇవి నడవగలవు. ఈ రోబో బరువు 51 కేజీలు ఉంటుంది.



# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!

సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు.



ఆధ్యాత్మికం

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి

## - పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించే 4 నూతన కార్యక్రమాల ద్వారా పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం అమర్ చంద్ కళ్యాణ మండపంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు.భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు.సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మన అర్జిల్లాకు పరిశీలనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని,



గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు.జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో నరేందర్, డిసిఓ శ్రీ మాల , ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తాహసిల్దార్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# నిధుల మంజూరుకై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత


## - సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే - కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ సంఘ నాయకులు



**లక్షెట్టిపేట, జనవరి 16, (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలో అసంపూర్తిగా మిగిలిన డా. బీ ఆర్ అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం రాత్రి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముల్కల రాందాస్, ప్రధాన కార్యదర్శి భైరం రవి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం నుంచి అంబేద్కర్ భవన్‌కు ఎలాంటి నిధులు అందలేదని, సభ్యులు సహకారంతో కొంత వరకు నిర్మాణం పూర్తి చేసుకుని అలాగే వదిలేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న భవనానికి తగిన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం లేకపోవడంతో ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందన్నారు. దళిత, బహుజనుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మండలంలో సంఘం కార్యక్రమాలకు అందుబాటులోకి తీసుకు రావాలంటే రూ. 15 లక్షల నిధులు అవసరమవుతాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు సంఘం సభ్యులకు తెలిపారు. అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇంకా ఎలాంటి సహాయానికైనా ఎల్లప్పుడూ తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, మాజీ మండలాధ్యక్షుడు దొంత నర్సయ్య, నాయకులు అడ్లూరి దేవేందర్, మినుముల జనార్దన్,గరిసే రవీందర్, గోడిశెల రవీందర్,పెండెం సత్తన్న, రాజు, వేముల ప్రేమ్ సాగర్, బన్న శ్రీనివాస్, సమ్మయ్య, బోనగిరి కుమార్ తదితరులు ఉన్నారు.

# మరో మూడు రోజుల్లో పెళ్లి.. కూతురును కాల్చిచంపిన తండ్రి





**మధ్యప్రదేశ్** : ఈ నెల 18న అంటే మరో మూడు రోజుల్లో ఆమె పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన కూతురును ఆమె తండ్రే అత్యంత కిరాతకంగా కాల్చిచంపాడు. మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ పట్టణం లో మంగళవారం మధ్యాహ్నం ఈ దారుణ ఘటన జరిగింది. పోలీస్ అధికారులు, పంచాయతీ పెద్దలు చూస్తుండగానే ఈ ఘటన చోటుచేసుకుంది. దేశవాలీ తుపాకులతో తండ్రి, మరో వ్యక్తి జరిపిన కాల్పుల్లో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. వివరాల్లోకి వెళ్తే.. గ్వాలియర్‌లోని గోలా కా మందిర్ ఏరియాకు చెందిన మహేశ్ గుర్జర్‌కు 20 ఏళ్ల కూతురు తనూ గుర్జర్ ఉంది. ఈ నెల 18న ఆమెకు పెళ్లి నిశ్చయించారు. అయితే తనూ గుర్జర్‌కు ఆ పెళ్లి ఇష్టం లేదు. తాను ప్రేమించిన విక్కీ అనే వ్యక్తినే పెళ్లి చేసుకుంటానని ఆమె పట్టుబట్టింది. దాంతో గత కొన్ని రోజులుగా కుటుంబసభ్యులు తనూను ఇంట్లో బంధించి కొట్టారు. తప్పించుకుని బయటకు వచ్చిన ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టింది. తన కుటుంబం తనకు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నదని, వారి నుంచి తనకు ప్రాణ హాని ఉన్నదని ఆ పోస్టులో పేర్కొన్నది. ఈ పోస్టు వైరల్ కావడంతో పోలీసులు ఆ గ్రామానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పెద్దలు పంచాయతీ ఏర్పాటు చేశారు. అయితే పంచాయతీ పెద్దలు చెప్పినప్పటికీ.. తన కుటుంబం కుదిర్చిన సంబంధం కాకుండా తాను ప్రేమించిన వ్యక్తినే పెళ్లి చేసుకుంటానని తనూ తెగేసి చెప్పింది. దాంతో తనూ ఇంటికి తీసుకెళ్లి నచ్చజెపుతానని ఆమె తండ్రి పోలీసులను కోరాడు. అయితే తండ్రితో ఇంటికి వెళ్లేందుకు తనూ నిరాకరించింది. తనను మహిళ సంరక్షణ కేంద్రంలో ఉంచాలని పోలీసులను కోరింది. దాంతో తాను తనూ ప్రైవేటుగా మాట్లాడుతానని చెప్పి పక్కకు తీసుకెళ్లాడు. ఎవరూ ఊహించని విధంగా తన దగ్గరున్న నాటు తుపాకీ తీసి ఛాతీలో కాల్చాడు. అక్కడున్న పంచాయతీ పెద్దలకు, పోలీసులకు ఏం జరుగుతుందో అర్థమయ్యే లోపే.. తనూ కజిన్ రాహుల్ కూడా ఆమెపై మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. తనూ నుదుటిలోకి, మెడలోకి, కన్ను ముక్కుకు మధ్య ప్రాంతంలోకి ఆ బుల్లెట్‌లు దూసుకెళ్లాయి. దాంతో తనూ అక్కడికక్కడే కుప్పకూలింది. అప్రమత్తమైన పోలీసులు తనూ తండ్రి మహేశ్ గుర్జర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడు హత్యకు ఉపయోగించిన తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న రాహుల్ కోసం గాలింపు చేపట్టారు. హత్యకు కొన్ని గంటల ముందు పోస్టు చేసిన ఓ వీడియోలో తనూ తను ప్రేమించిన విక్కీ గురించి చెప్పింది. విక్కీతో ఆరేండ్లుగా తాను ప్రేమలో ఉన్నానని, ముందుగా అతనితో పెళ్లికి తన పేరెంట్స్ ఒప్పుకున్నారని, ఆ తర్వాత మాట మార్చారని పేర్కొంది. ఆ పోస్టు పెట్టిన కొన్ని గంటలకే తండ్రి చేతిలో ఆమె హత్యకు గురైంది.

# మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు



మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

# సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!



సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

# పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

## చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, జనవరి 15, (ది క్రైమ్ న్యూస్):** కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేస్తూ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అర్హులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 75 లక్షల రూపాయల విలువగల 75 కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 24 లక్షల 11 వేల 5 వందల రూపాయల విలువ గల 82 సిఏంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి ఆగస్టు నెల నుండి డిసెంబర్ నెల వరకు 8 కోట్ల 35 లక్షల 25 వేల 5 వందల రూపాయల విలువ గల 3706 సిఎంఆర్ఎఫ్ చెక్కులను,1 కోటి 59 లక్షల 25 వేల రూపాయల విలువ గల 85 ఎల్ ఓ సి లను,10 కోట్ల 10 లక్షల 18 వేల 812 రూపాయల విలువ గల 1061 కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని లక్ష్మణ్ కుమార్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు కుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ నెల 26 నుండి ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల జారి, రైతు భరోసా వంటి అమలు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో గ్రామ సభను ఏర్పాటు చేసి అర్హులైన లబ్దిదారులకు మాత్రమే ఇళ్లను పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ పారుపేల్లి శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హుజురాబాద్ జనవరి 15 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి లాప్రోస్కోపీ సర్జన్, జమ్మికుంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పారుపేల్లి శ్రీకాంత్ రెడ్డి సేవలు పేద ప్రజలు ఎన్నటికి మరువలేనివని తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎస్ఆర్ ఆస్పత్రిలో శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చేత కేక కట్ చేసి కేకు తినిపించి, ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మారుమూల గ్రామం నుంచి పేద కుటుంబం నుండి వైద్యుడిగా ఎదిగి, ఎంతోమందికి నిస్వార్థంగా సేవలందిస్తూ.. పేద ప్రజల ప్రాణాలు రక్షిస్తున్న గొప్ప వైద్యుడు అన్నారు. ఎంతోమందికి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని తక్షణమే స్పందించి సరైన సమయంలో సరైన వైద్యం అందించి ప్రాణాలు రక్షించిన పేదల వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి అని కొనియాడారు. అలాంటి వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి నిండా నూరేళ్లు జీవించి పేద ప్రజలకు మరెన్నో సేవలందించాలని ఆకాంక్షించారు.





## దేశం కోసం సైనికులు చేసిన త్యాగాలను మాటల్లో చెప్పలేం..

### - ఆర్మీ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ ఆర్మీ సైనికులకు సన్మానం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 15:** రామగిరి మండలంలో ఆర్మీ డే సందర్భంగా సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో దేశ ఆర్మీలో పనిచేసి పదవీవిరమణ పొందిన తరువాత సింగరేణి సంస్థలో చేరి ఓసీపీ-టు సేవలందిస్తున్నా మాజీ సైనికులు కోట రవీందర్ రెడ్డి,మదన్ ప్రసాద్,కసిం,దర్మెందర్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలమూరి శ్రీనివాస్, డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ దేశ భద్రత కోసం సైనికులు చేసిన త్యాగాలను మాటల్లో వర్ణించలేమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్,డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి అభివర్ణించారు. దేశ రక్షణలో వారి సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే సైనికుల, మాజీ సైనికుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మనం ఈరోజు ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నామంటే దానికి కారణం భారత సైనికులు, 24 గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, కాశ్మీరు మంచును, మేఘాలయా వర్షాలను లెక్కచేయకుండా దేశరక్షణలో ప్రాణత్యాగానికైనా సిద్ధపడుతారు. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచుగడ్డల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తున్నారు. వారిని స్మరించు కోవడం మన బాధ్యత అని తెలిపారు. అలాగే మాజీ సైనికులు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని రక్షించడంలో మన సైనికుల నిబద్ధత తిరుగులేనిది. సైన్యాన్ని చూసి యావత్ దేశం గర్విస్తోంది' అని 1947లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1949 వరకు కూడా భారత సైన్యానికి ఒక బ్రిటీష్ అధికారి జనరల్ ఫ్రాన్సిస్ బుచర్ నాయకత్వం వహించారు. 1949 జనవరి 15న ఆయన పదవి విరమణ చేసిన భారతీయుడైన లెఫ్టినెంట్ జెనెరల్ యం యం కరియప్పకు భారత సైన్య పగ్గాలను అప్పగించారు. దీంతో భారత సైన్యానికి మొట్టమొదటి భారతీయ ఆర్మీ జనరల్ యం యం కరియప్ప చరిత్రకెక్కారు. ఆ రోజు భారత సైన్యం పూర్తిగా బ్రిటీష్ వారి నుంచి విముక్తి పొందింది గనుక ఈ రోజునే భారత సైన్యం ఇండియన్ ఆర్మీ డే వేడుకలు జరుపుకుంటుందని, మమ్ములను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యమంలో ఓసిపి-టు సంక్షేమ అధికారి ప్రీతి,లయన్స్ క్లబ్ సభ్యులు ఎల్లంకీ రామారావు, మేకల మారుతి యాదవ్, పరాంకుశం శ్రీనివాస చారి, కార్మిక సంఘ నాయకులు ఎంఆర్సీ రెడ్డి, రామిడ్ల మనోహర్, సంతోష్, సదానందం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.







## మీరు ఎస్‌బీఐ కార్డులు ఉపయోగిస్తున్నారా.? అయితే మీకో బ్యాడ్ న్యూస్..




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ తమ ఖాతాదారులకు ఒక బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎస్‌బీఐ కార్డులపై ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏ బ్యాంక్ అయిన తమ ఖాతాదారులకు అందించే కార్డులపై ఛార్జీలు వసూలు చేస్తుందనే విషయం తెలిసిందే. ఈ ఛార్జీలను బ్యాంకులు ఏడాదికి ఒకసారి అకౌంట్ హెూల్డర్స్ నుంచి వసూలు చేస్తాయి. అయితే తాజాగా ఈ ఛార్జీలను పెంచుతూ ఎస్‌బీఐ నిర్ణయం తీసుకుంది. కొన్ని డెబిట్ కార్డులకు సంబంధించిన వార్షియ మెయింటెనెన్స్ ఛార్జీలను పెంచుతున్న ఎస్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. పెంచిన ఈ ఛార్జీలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందులో భాగంగా ఎస్‌బీఐ క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై ఛార్జీలను ఏకంగా రూ. 75 పెంచేసింది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీ రూ. 125తో పాటు అదనంగా జీఎస్టీ ఉండగా ప్రస్తుతం దీనిని రూ. 200లతో పాటు జీఎస్టీకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డ్, మై కార్డ్ (ఇమేజ్ కార్డ్) వాంటి వాటిపై ఏకంగా 50 శాతం మేర ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీలు రూ. 175ం జీఎస్టీగా ఉండగా, ప్రస్తుతం రూ. 250ం జీఎస్టీకి పెంచచారు. వీటితో పాటు ప్లాటినమ్ డెబిట్ కార్డు ఛార్జీలను కూడా పెంచేశారు. వీటిపై యాన్యువల్ ఛార్జీలను 30 శాతం పెంచారు. ప్రస్తుతం వీటిపై ఏడాదికి రూ. 250 ప్లస్ జీఎస్టీగా ఉండగా, రూ. 325కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ ప్రైడ్ ప్రీమియమ్ బిజినెస్ డెబిట్ కార్డు వంటి వాటి ప్రీమియం కార్డుల ఛార్జీల్ని రూ. 350 ప్లస్ జీఎస్టీ నుంచి రూ. 425 ప్లస్ జీఎస్టీగా నిర్ణయించింది. ఇక్కడ జీఎస్టీ ప్రతి దాంట్లో 18 శాతంగా ఉంటుంది. ఎస్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయంతో యూజర్లపై భారం పడనుంది.

## హీరో ఈవీ స్కూటర్‌పై షాకింగ్ ఆఫర్లు.. ఏకంగా రూ.27 వేల తగ్గింపు



భారతదేశంలో ఈవీ వాహన మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతుంది. అన్ని కంపెనీలు సరికొత్త ఆఫర్లను అందిస్తూ ఈవీ వాహనాల కొనుగోలును ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఆర్థిక ముగింపు నేపథ్యంలో ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. తాజాగా హీరో మోటోకార్ప్‌కు సంబంధించిన ఎలక్ట్రిక్ బ్రాండ్ విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై కంపెనీ ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తోంది. ముఖ్యంగా మార్చి 31లోపు విడా ఈవీ స్కూటర్ కొనుగోలు చేస్తే రూ.27 వేల భారీ తగ్గింపును అందిస్తుంది. అయితే అధునాతన ఫీచర్లతో వచ్చే ఈవీ స్కూటర్‌పై ఆఫర్లను ఎలా పొందాలో? తెలుసుకుందాం. మార్చి నెలలో తమ అమ్మకాలను పెంచుకోవడానికి అనేక ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులు ఆఫర్లు, డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ క్రమంలో విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై హీరో ఎలక్ట్రిక్ కూడా డిస్కౌంట్లను అందిస్తోంది. మార్చి 2024లో విడా వీ1 లైనప్‌లో రూ. 27 వేల వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని కంపెనీ అందిస్తోంది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్యాకేజీ వాలిడిటీ ఐదేళ్లపాటు ఉంటుంది. ఈ స్కూటర్ మార్చి 31, 2024 లోపు కొనుగోలు చేసినట్లయితే ఐదు సంవత్సరాలు లేదా 50 వేల కిలోమీటర్ల పొడిగించిన బ్యాటరీ వారంటీని, రెండు వేల కంటే ఎక్కువ ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్‌లకు యాక్సెస్, ఉచిత సేవ, 24ఐ7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్‌ను అందిస్తుంది. యాప్‌లో కనెక్టివిటీ, సేఫ్టీ ఫీచర్‌లను ఉపయోగించడానికి అనువుగా ఉంటుంది. హీరో కంపెనీకు సంబంధించిన విడా ఎలక్ట్రిక్ స్కూటర్ క్రూయిజ్ కంట్రోల్, బూస్ట్ మోడ్, టూ-వే థొరెటల్, కీ-లెస్ యాక్సెస్, ఏడు అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్ వంటి అనేక ఫీచర్లతో అందిస్తున్నారు. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం ఈ స్కూటర్‌ను పూర్తి ఛార్జ్ తర్వాత 110 కిలోమీటర్ల వరకు నడపవచ్చు. దీని గరిష్ట వేగం గంటకు 80 కిలోమీటర్ల వరకు ఉంటుంది. విడా వీ1 ప్లస్ వేరియంట్‌ను హీరో మోటోకార్ప్ నుండి రూ. 97800 ఎక్స్-షోరూమ్ ధరతో కొనుగోలు చేయవచ్చు. అలాగే విడా వి1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.26 లక్షలుగా ఉంది.

## న్యూ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఆకట్టుకోనున్న వన్‌ప్లస్ 13

వన్‌ప్లస్ 12కు కొనసాగింపుగా రానున్న వన్‌ప్లస్ 13 స్పెసిఫికేషన్స్ ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ఫ్రెష్ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఈ డివైజ్ కస్టమర్ల ముందుకు రానుందని చెబుతున్నారు. లీకైన వివరాల ప్రకారం కెమెరా మాడ్యూల్‌లో మార్పులతో పాటు డిజైన్‌లో మార్పుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. రానున్న వన్‌ప్లస్ 13 రీవ్యాంప్డ్ కెమెరా మాడ్యల్ డిజైన్ కలిగిఉంటుందని వన్‌ప్లస్ క్లబ్ పోస్ట్ వెల్లడించింది. వన్‌ప్లస్ 12 సిరీస్‌లో కనిపించే డిజైన్‌కు భిన్నంగా వన్‌ప్లస్ 13 రీడిజైన్‌తో కస్టమర్ల ముందుకు రానుంది. ఒప్పో సబ్సిడరీ వన్‌ప్లస్ లేటెస్ట్ డివైజ్‌లో 50 ఎంపీ మెయిన్ కెమెరా, 6ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో కూడిన 50 ఎంపీ పెరిస్కోర్ కెమెరాలు వంటి ఫీచర్లను కలిగిఉంటుందని డిజిటల్ చాట్ స్టేషన్ అంచనా వేసింది. వీటికి తోడు వన్‌ప్లస్ 13 క్వాల్‌కాం నెక్ట్స్ జెన్ చిప్ స్నాప్‌డ్రాగన్ 8జెన్ 4చిప్‌సెట్‌పై రన్ అవుతుందని భావిస్తున్నారు. ఇక వన్‌ప్లస్ 13 2కే స్ర్కీన్, అల్ట్రాసోనిక్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్‌ను కలిగిఉంటుందని అంచనా.



# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి

## - రామగిరి కోటను టూరిజం హబ్‌గా మార్చండి..

## - కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 15:-** కాళేశ్వరం మంథని రామగిరి'ని ఆధ్యాత్మిక వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి... అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. 'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందు కుంటున్నాయి. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీ ల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా



అభివృద్ధి చేయొచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలి. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలి' అని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది. రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి.

ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి' అని కోరారు.



# అపార్ కార్డ్ గురించి అవగాహన కలిగి ఉండాలి

## - టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు

ధర్మారం,జనవరి 15 (ది క్రైమ్ న్యూస్): ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో ఎయిడెడ్ స్కూల్స్ లలో, కాలేజీలలో అపార్ కార్డు గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు అన్నారు. ధర్మారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ... అపార్ అంటే ఆటో మేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అని తెలిపారు. దీనిని కేంద్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తున్నారని అన్నారు. అందరికి ఆధార్ కార్డు ఉండి దానిలో 12 అంకెల నంబర్ ఉంటుందని ఆ నంబర్ కొడితే అందరి బయోడేటా తెలుస్తాయని అన్నారు. అలాగే పాన్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు తెలుస్తాయని, ఆధార్ కార్డు దేశ పౌరునిగా ఏ విధంగా గుర్తింపునిస్తుందో అలాగే విద్యార్థులకు కూడ కేజీ టు పీజీ వరకు ప్రైవేటు ప్రభుత్వ కాలేజీ యూనివర్సిటీలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారికి ఒక ఐడి కార్డు ఎలా జారీ చేస్తారో ఆ ఐడి కార్డు పేరే అపార్ అంటారని తెలిపారు. దీని వల్ల విద్యార్థులకు చాలా వరకు బెనిఫిట్స్ జరుగుతాయని అన్నారు. అవి ఏంటంటే ఆన్లైన్లో ఏదైనా అప్లై చేయాలంటే అన్ని



సర్టిఫికెట్స్ తో వెళ్లాలి ఏదైనా జాబ్ కి వెళ్లాలంటే అన్ని సర్టిఫికెట్స్ తో ఉన్న ఒక ఫైల్ తో వెళ్లాలి ఏదైనా సర్టిఫికెట్ ఎక్కడైనా పోతుందేమోనని భయంతో జాగ్రత్తగా వెళ్తామని భౌతికంగా మన వద్ద ఉండవలసినది ఇలాంటి సందర్భాల్లో మన సర్టిఫికెట్స్ పోగొట్టుకున్న వాటిని ఈ అపార్ కార్డు ద్వారా పొందవచ్చు నని తెలిపారు. భౌతికంగా, ఫిజికల్ గా ఎలాంటి సర్టిఫికెట్స్ వెంట తీసుకు వెళ్లకుండా అపార్ కార్డు నెంబర్ ఇస్తే ఉద్యోగాలకు, పాఠశాల, కాలేజీ, యూనివర్సిటీలలో మార్చుకొనుటకు సులువుగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. బర్త్ సర్టిఫికెట్స్ లో ఒక పేరు స్పెల్లింగ్ మిస్టేక్స్ తో ఉంటుంది, స్టడీ సర్టిఫికెట్స్ లో స్పెల్లింగ్ మిస్టేక్స్ తో ఒక పేరు ఉంటుంది, తల్లిదండ్రుల పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ తో ఉంటాయి వీటిని సరి చేసుకోవడానికి ఈ అపార్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు, విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ తో, కరస్పాండెన్స్ తో సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. పోయిన సర్టిఫికెట్లను తిరిగి పొందటానికి ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగ ఉంటుందని అన్నారు. అపార్ ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక ఐడిగా జీవితాంతం ఉపయోగపడుతుందనీ అన్నారు. జాతీయ విద్యా విధానం 2020 లో కేంద్ర విద్యా విధాన పరిషత్ అన్ని రాష్ట్రాలలోనూ ఈ అపార్ కార్డును పాస్ చేయించిందని అన్నారు. ఆధార్, బర్త్, స్కూల్ సర్టిఫికెట్స్ లో తప్పులు లేకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని దార మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా నాయకులు సుంచు మల్లేశం, కాల్వ కుమార్, పేరెంట్ వడ్కాపురం రవి. తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.జి-త్రీ, అడ్రియాల ఏరియాలలో పర్యటించిన స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 15:-** సింగరేణి సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి బుధవారం రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించారు. జి.యం. కార్యాలయానికి ఏ విచ్చేసిన వారిని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సన్మానించారు. ఈసందర్భంగా రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ బి.ఐలయ్య, డిపిఎం గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# ఇలాంటి ఛాతీ నొప్పిని నమ్మితే డేంజర్..!

## అది ప్రాణాంతక గుండె జబ్బులకు సంకేతం కావొచ్చు..!



హార్ట్ ఎటాక్, గుండెపోటు ప్రస్తుతం ఇలాంటి ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. కానీ, మన శరీరంలో ఈ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన కొన్ని సంకేతాలు ముందుగానే కనిపిస్తాయని, వాటిని మనం పెద్దగా పట్టించుకోకపోవటం వల్లే గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కానీ, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలకు ముందు కనిపించే లక్షణాలు, సంకేతాలలో ఛాతీ నొప్పి ఒకటి. అయితే, మనలో చాలా మందికి ఛాతీ నొప్పి అనిపిస్తుంది.. కానీ, కొన్ని రకాల చాతీ నొప్పి ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఇలాంటి చాతి నొప్పి కొన్నిసార్లు అకస్మాత్తుగా చాలా తీవ్రంగా మారుతుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. అలాగే, కొన్నిసార్లు ఇది తక్కువ వ్యవధిలో జరుగుతుంది. తేలికపాటిగా వచ్చిపోతుంది.. నొప్పితో పాటు, కొందరికీ ఛాతీలో మంటగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఛాతీ నొప్పి గుండె జబ్బులకు సంకేతం కావచ్చు.. దానిని విస్మరిస్తే అది ప్రాణాలకే ప్రమాదం అవుతుంది. ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె జబ్బుల విషయంలో శరీరంలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా సమయానికి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు.. అందులో భరించలేనంతగా వచ్చే ఛాతీ నొప్పి చిన్నదే. దీంతో పెద్దగా ముప్పు ఏమీ ఉండదు. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మెడ, దవడకు, తరువాత వెనుకకు లేదా కిందకి, ఒకటి లేదా రెండు చేతులకు వ్యాపిస్తుంది. మీరు ఈ రకమైన నొప్పిని అనుభవిస్తున్నట్లయితే, దానిని అస్సలు విస్మరించకూడదని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ నొప్పి గుండె సంబంధిత సమస్యలకు ప్రత్యక్ష కారణం కావచ్చునని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో, వివిధ రకాల ఛాతీ నొప్పి, దానితో సంబంధం ఉన్న వ్యాధుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. గుండె సంబంధిత ఛాతీ నొప్పి.. నిపుణుల ప్రకారం.. ఛాతీ నొప్పి సాధారణంగా గుండె జబ్బులతో ముడిపడి ఉంటుంది. అయితే గుండె జబ్బులు ఉన్న చాలా మంది వ్యక్తులు తేలికపాటి అసౌకర్యాన్ని అనుభవిస్తుంటారు. వారు వాస్తవానికి నొప్పిని వర్ణించలేరు. అటువంటి పరిస్థితిలో గుండెపోటు లేదా ఏదైనా ఇతర గుండె సమస్య కారణంగా ఛాతీ అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రింది లక్షణాలు ఉంటే విస్మరించకండి.. వికారం లేదా వాంతులు చల్లని చెమట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది మైకము లేదా బలహీనత ఛాతీలో ఒత్తిడి, భారం, దహనం లేదా బిగుతు వెన్ను, మెడ, దవడ, భుజాలు, ఒకటి లేదా రెండు చేతులను నలిపివేస్తున్నట్టుగా, కత్తితో పొడిచేస్తున్నట్టుగా నొప్పి నొప్పి కొన్ని నిమిషాల కంటే ఎక్కువ ఉంటుంది. చర్యతో మరింత తీవ్రమవుతుంది, కొంతకాలం తర్వాత వెళ్లి తిరిగి వస్తుంది. ఇతర రకాల ఛాతీ నొప్పి.. ఛాతీలో నొప్పి గుండెకు సంబంధించినదా లేక మరేదైనా కారణమా అని చెప్పడం కష్టం. అటువంటి పరిస్థితిలో మీరు దానిని గుర్తించడం ద్వారా నొప్పిని గుర్తించవచ్చు. సాధారణంగా, మీరు ఈ క్రింది లక్షణాలను అనుభవిస్తే గుండె సమస్య కారణంగా ఛాతీ నొప్పి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. మింగడానికి ఇబ్బందిగా ఉంటుంది. నొప్పి ఎక్కువ సమయం ఉంటుంది. మీరు మీ శరీర స్థితిని మార్చినప్పుడు తగ్గిపోవటం గానీ, లేదంటే మరింత తీవ్రంగా గానీ, మారుతుంది. పుల్లని రుచి లేదా ఆహారం నోటిలోకి తిరిగి రావడం గుండెల్లో మంట క్లాసిక్ లక్షణాలు రొమ్ము ఎముక వెనుక బాధాకరమైన, మండే అనుభూతి కలుగుతుంది. గుండె లేదా కడుపు సమస్యల వల్ల సంభవించవచ్చు.

# మాంసాహారం ఎక్కువగా తినేవారిలో ఈ క్యాన్సర్ ముప్పు ఎక్కువ!




మాంసం తినేవారికి కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సవాలు, వైద్య పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ జీర్ణవ్యవస్థలోని ప్రధాన అవయవాలను ప్రభావితం చేస్తుంది. ఇది పోషకాలను గ్రహించడంలో, కడుపు నుండి వ్యర్థాలను తొలగించడంలో జోక్యం చేసుకుంటుంది. కొన్ని ప్రమాద కారకాలు ఈ క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటాయి. మాంసాహారం ఎక్కువగా తినడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ కూడా వస్తుంది. తగినంత వ్యాయామం చేయకపోవడం, స్థూలకాయంగా ఉండటం, ఆల్కహాల్ లేదా పొగాకు తాగడం, పండ్లు, కూరగాయలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం, ఫైబర్, కొవ్వు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటివి పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా రెడ్ మీట్ లేదా ప్రాసెస్ చేసిన మాంసాన్ని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మాంసాలను అధిక ఉష్ణోగ్రతల వద్ద వండినప్పుడు, అవి క్యాన్సర్ కారక రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలు: మలబద్ధకం, విరేచనాలు, మలంలో రక్తం, మలవిసర్జన సమయంలో కడుపునొప్పి, రక్తహీనత, అలసట, బరువు తగ్గడం వంటివి పట్టించుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా, వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు.

# పుచ్చగింజల్ని వృద్ధాగా పారేస్తున్నారా? ఈ విషయం తెలిస్తే భద్రంగా దాచేస్తారు..

వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. రుచితోపాటు వేసవి తాపాన్ని నివారించడంలో పుచ్చకాయలు ఉపయోగపడతాయి. అయితే పుచ్చ కాయ విత్తనాలు వృద్ధాగా పారేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే పుచ్చకాయ మాదిరిగానే దాని గింజల్లో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పుచ్చకాయ గింజలను బయటకు తీసి నీటితో బాగా శుభ్రం చేయాలి. తర్వాత వీటిని పొట్టు తీసి ఎండలో బాగా ఆరబెట్టాలి. ఒలిచిన పుచ్చకాయ గింజలు కూడా మార్కెట్‌లో దొరుకుతాయి. జర్నల్ ఆఫ్ ఫార్మాకోగ్నోసీ అండ్ ఫైటోకెమిస్ట్రీలో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. పుచ్చకాయ విత్తనాలను (క్షయవ్యాధి) చికిత్సలో ఉపయోగిస్తారు. ఊపిరితిత్తులలో బ్యాక్టీరియా చేరడం వల్ల దగ్గు సంభవిస్తుంది. మీకు కూడా దగ్గు ఉంటే ఈ గింజలు తీసుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా పుచ్చ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. పుచ్చకాయ గింజలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కిడ్నీలలో ఏర్పడే రాళ్లను నియంత్రిస్తుంది. మూత్రపిండాలపై ఒత్తిడిని నివారిస్తుంది. పుచ్చకాయ గింజల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నరాల, కండరాల సంకోచంలో సహాయపడుతుంది. ఈ పండు గింజలు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడతాయి.

# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.



# కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చుకున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

## ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

# ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



# ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృథా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

## ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..! రోజూ తింటే రోగాలు మాయం.. మెరిసే, అందమైన చర్మం మీ సొంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

## మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

# నెలకు రూ.1000తోనే రూ. 8లక్షలు సంపాదించే అవకాశం.. పైగా పూర్తిగా పన్ను రహితం..

మీరు ఏదైనా మంచి పథకంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటన్నారా? అది మీరు వెచ్చించే ప్రతి రూపాయి తిరిగి అధిక మొత్తంలో రాబడి రావాలని కోరుకుంటున్నారా? అయితే ఈ కథనం మీ కోసమే. ఈ పథకంలో పెట్టుబడికి గ్యారంటీ వడ్డీతో రాబడిని అందించే బెస్ట్ స్కీమ్ ను మీకు అందిస్తున్నాం. దీనిలో కచ్చితమైన రాబడి అందుతుంది. పైగా ప్రభుత్వ భరోసా కూడా ఉంటుంది. అదే పోస్ట్ ఆఫీసులో అందుబాటులో ఉంటుంది. ఆ పథకం పేరు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్). ఇది ప్రభుత్వం హామీనిచ్చే పథకం. ఇందులో దీర్ఘకాలంలో మంచి రాబడులు అందుతాయి. ఎక్కువ కాలం పెట్టుబడులు చేయాల్సి ఉంటుంది. దీనిలో నెలకు మీరు రూ. 1000 పెట్టుబడి పెడుతూ ఉంటే మెచ్యూరిటీ సమయానికి రూ. 8లక్షల కంటే ఎక్కువ సంపాదించుకోవచ్చు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. 15ఏళ్లకు మెచ్యూరిటీ.. పథకం 15 సంవత్సరాలలో మెచ్యూర్ అవుతుంది. మీరు దీని నుంచి మరింత ప్రయోజనం పొందాలనుకుంటే, మీ ఖాతాను మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. పీపీఎఫ్‌లో ఏటా రూ.500 నుంచి రూ.1.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ప్రస్తుతం దానిపై 7.1 శాతం వడ్డీ ఇస్తోంది. ఈఈఈ కేటగిరీకి




చెందిన ఈ పథకంలో, వడ్డీని కూడా మూడు మార్గాల్లో ఆదా చేసుకోవచ్చు. ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఏదైనా పోస్టాఫీసు లేదా ప్రభుత్వ బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. మీరు ఈ పథకంలో నెలకు కేవలం రూ. 1,000 పెట్టుబడి పెడితే, మీరు కొన్ని సంవత్సరాలలో రూ. 8 లక్షల కంటే ఎక్కువ జోడించవచ్చు. 8 లక్షలకు పైగా ఎలా.. ఈ పథకంలో ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, ఏడాదికి రూ.12,000 ఇన్వెస్ట్ చేస్తారు. స్కీమ్ 15 సంవత్సరాల తర్వాత మెచ్యూర్ అవుతుంది. అయితే మీరు దీన్ని ఒక్కొక్కటి 5 సంవత్సరాల బ్లాక్‌లలో రెండుసార్లు పొడిగించాలి. 25 సంవత్సరాల పాటు నిరంతరంగా పెట్టుబడిని కొనసాగించాలి. 25 ఏళ్ల పాటు ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.3,00,000 ఇన్వెస్ట్ చేస్తారు. కానీ 7.1 శాతం వడ్డీ ప్రకారం, మీరు వడ్డీ నుంచి రూ. 5,24,641 మాత్రమే తీసుకుంటారు. మీ మెచ్యూరిటీ మొత్తం రూ. 8,24,641 అవుతుంది. మూడు మార్గాల్లో పన్ను ఆదా.. పీపీఎఫ్ అనేది ఈఈఈ కేటగిరీ పథకం, కాబట్టి మీరు ఈ పథకంలో 3 రకాలుగా పన్ను మినహాయింపు పొందుతారు. ఈఈఈ అంటే మినహాయింపు మినహాయింపు మినహాయింపు. ఈ కేటగిరీలోకి వచ్చే పథకాలలో, ఏటా డిపాజిట్ చేసిన మొత్తంపై పన్ను ఉండదు, ఇది కాకుండా, పథకంలో ప్రతి సంవత్సరం సంపాదించిన వడ్డీకి పన్ను విధించరు. మెచ్యూరిటీ సమయంలో అందుకున్న మొత్తం కూడా పన్ను రహితం అంటే పెట్టుబడి, వడ్డీ, రాబడి మూడింటిలోనూ పన్ను ఆదా అవుతుంది. పొడిగింపు నియయం ఇలా.. పీపీఎఫ్ ఖాతా పొడిగింపు 5 సంవత్సరాల బ్లాక్‌లలో జరుగుతుంది. పీపీఎఫ్ పొడిగింపు విషయంలో, పెట్టుబడిదారుడికి రెండు రకాల ఎంపికలు ఉన్నాయి. మొదటిది, కంట్రీబ్యూషన్ కడుతూనే ఖాతా పొడిగింపు. రెండవది, పెట్టుబడి లేకుండా ఖాతా పొడిగింపు. మీరు కంట్రీబ్యూషన్ కడుతూనే పొడిగింపు పొందాలనుకుంటే మీరు ఖాతా ఉన్న బ్యాంకు లేదా పోస్టాఫీసుకు దరఖాస్తును సమర్పించాలి. మెచ్యూరిటీ తేదీ నుంచి 1 సంవత్సరం పూర్తికాకముందే మీరు ఈ దరఖాస్తును అందించాల్సి ఉంటుంది.

# కొత్త స్విఫ్ట్‌కు మార్కెట్లో తీవ్ర పోటీ.. ఆ మూడింటిలో ఏది బెస్ట్..

మారుతి సుజుకీ నుంచి 2024 మోడల్ స్విఫ్ట్ మన దేశంలో లాంచ్ అయ్యింది. ఇది ఇక్కడ లాంచ్ అయిన నాలుగో జనరేషన్ స్విఫ్ట్. మొదటి తరం 2005లో, రెండవ తరం 2011లో, మూడవ తరం 2018లో ప్రారంభమైంది. ఇప్పుడు నాల్గో తరం స్విఫ్ట్ భారతీయ మార్కెట్లో అధికారికంగా ప్రారంభమైంది. ఈ కారు హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, సిట్రోయిన్ సీ3, బాలెనో వంటి దాని కార్లతో బ్రాండ్లతో పోటీ పడనుంది. ఈ నేపథ్యంలో అసలు కొత్త వేరియంట్ స్విఫ్ట్ పూర్తి వివరాలతో పాటు మార్కెట్లో ఇతర పోటీదారులతో పోల్చితే దీని పరిస్థి ఏమిటి? ధర, స్పెసిఫికేషన్లు, ఫీచర్ల వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. మారుతి సుజుకీ స్విఫ్ట్ ధర.. 2024 మారుతీ సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 నుంచి 9.64 లక్షల ఎక్స్-షోరూమ్ ధరల శ్రేణిలో ఉంటుంది. స్విఫ్ట్ దాని ధరలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తోంది. ప్రస్తుం ఇదే బ్రాండ్ అయితన బాలెనో రేంజ్‌లో దీని ధర ఉంది. బాలెనో ఎక్స్-షోరూమ్ ధర రూ. 6.66 నుంచి 9.88 లక్షల వరకు ఉంది. బాలెనో పరిమాణంలో చాలా పెద్దది, స్విఫ్ట్ తో పోల్చితే ఎక్కువ ప్రీమియం లుక్ లో కనిపిస్తుంది. 2024 మారుతి సుజుకి స్విఫ్ట్.. 2024 స్విఫ్ట్ 3860 ఎంఎం పొడవు, 1735 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 265 ఎల్ బూట్ స్పేస్, 245ఎంఎ వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 80.46 బీహెచ్పీ, 111.7 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే కొత్త 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్తో వస్తుంది. ఈ ఇంజన్ 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో వస్తుంది. ఇది ఎంటీ వెర్షన్ కు 24.8 కేఎంపీఎల్, ఏఎంటీ వెర్షన్ కు 25.75 కేఎంపీఎల్ మైలేజీని అందిస్తుంది. భద్రత పరంగా ఇది 6-ఎయిర్ బ్యాగ్ లను కలిగి ఉంటుంది. అలాగే స్టాండర్డ్, ఈఎస్సీ, హిల్ హోల్డ్ అసిస్ట్, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక వైపు పార్కింగ్ సెన్సార్లు, పార్కింగ్ కెమెరా, ఐసో ఫిక్స్ పాయింట్లతో అమర్చబడి ఉంటుంది. దీని ఫీచర్ లిస్ట్ ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్ స్టాండర్డ్, 6-స్పీకర్ ఆర్కమిస్ సౌండ్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్ అసిస్టెంట్, 9 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ ఛార్జర్, స్టప్ పార్క్/స్టాప్ బటన్, క్రూయిజ్ కంట్రోల్ రియర్ వైపర్ అండ్ వాషర్, ఆటో హెడ్ ల్యాంప్లు, యూఎస్బీ ఏబీసీ బోర్డు, కనెక్ట్ చేసిన కార్ టెక్నాలజీ అందుబాటులో ఉంటుంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్.. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ ను రూ. 5.92 నుంచి రూ. 8.66 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో అందిస్తుంది. ఇది 3815 ఎంఎం వెడల్పు, 1680 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 260 ఎల్ బూట్ స్పేస్, 2450 ఎంఎం వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 81.86 బీహెచ్పీ, 113.8 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ తో అందించబడుతుంది. ఆఫర్లో ఉన్న ట్రాన్స్ మిషన్ ఎంపికలలో 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ఉన్నాయి. ఈ కారు పెట్రోల్, సీఎన్జీ ఆప్షన్లలో అందుతుంది. భద్రత పరంగా హ్యుందాయ్ గ్రాండ్ 110 నియోస్ 6-ఎయిర్ బ్యాగ్ లతో వస్తుంది. స్టాండర్డ్, ఈఎస్సీ, వీఎస్ఎం, హెచ్ఏసీ, ఏబీఎస్ తో కూడిన ఈ8డీ, టీపీఎంఎస్, ఐసోఫిక్స్ పాయింట్లు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఫాలో మీ హెరీమ్ హెడ్ ల్యాంప్, 3- పాయింట్ సీట్ బెల్ట్ ను కలిగి ఉంటుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్, హెడ్ ల్యాంప్, షార్ఫోన్ యాంటెన్నా.. 3.5 అంగుళాల ఎంఐడీ, 8 అంగుళాల ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్, యపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్




రికగ్నిషన్, యూఎస్బీ పోర్టు, వైర్ లెస్ ఛార్జర్, పుష్ స్టార్ట్/ఫ్లాప్ బటన్, ఈపీఎస్, ఆటోమేటిక్ హెర్ల్యాంప్లు, వెనుక వైపర్, వాషర్ వంటివి ఉన్నాయి. సిట్రోయెన్ సీ3.. మరోవైపు సిట్రోయెన్ సీ3 హ్యాచ్ బ్యాక్ రూ. 6.16 నుంచి 9.23 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో లభిస్తుంది. దీని పొడవు 3981 ఎంఎం, వెడల్పు 1733 ఎంఎం, ఎత్తు 1586 ఎంఎం, 315 ఎల్ బూట్ స్పేస్, వీల్ బేస్ వీల్బేస్ 2540 ఎంఎం ఉంటుంది. దీనికి 180 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఉంది. సిట్రోయిన్ సీ3 రెండు ఇంజిన్ ఎంపికలతో లభిస్తుంది. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 80.87 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ 108.50 బీహెచ్పీ, 190ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. పెట్రోల్ ఇంజిన్ 5-స్పీడ్ ఎంటీతో.. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 6-స్పీడ్ ఎంటో వస్తుంది. ఈ రెండు ఇంజిన్ ఎంపికలు 5-స్పీడ్ ఎంటీతో అందుబాటులో ఉన్నాయి. ఈ రెండూ మోడళ్లు 19.3 కిలోమీటర్ల మైలేజీని అందిస్తాయి. భద్రత పరంగా డ్యూయల్-ఎయిర్ బ్యాగ్ లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఈఎస్పీ, హిల్ హెరీల్డ్, టీపీఎంఎస్, కలిగి ఉంటుంది. ఫీచర్ల విషయానికి వస్తే ఎల్ఈడీ డీఆర్ ఎల్, ఫ్రంట్ అండ్ రియర్ స్కిడ్ ప్లేట్లు, 10.24-అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటివి ఉంటాయి. ఏది బెస్ట్? అన్నింటినీ దృష్టిలో ఉంచుకుంటే, సిట్రోయన్ సీ3 పరిమాణం, బూట్ స్పేస్ పరంగా ఈ మూడింటిలో అతిపెద్దది. ఇది అధిక గ్రౌండ్ క్లియరెన్సును కూడా అందిస్తుంది. సీ3 బహుళ ఇంజిన్ ఎంపికలను కూడా అందిస్తుంది. ఇది చాలా శక్తివంతమైనది. అయితే ఇది దాని పోటీదారుల వలె ప్రామాణికంగా 6 ఎయిర్ బ్యాగ్ లను కలిగి లేదు. అయితే ఇది ఫీచర్ల పరంగా ఇతర పోటీ దారులతో సమానంగా ఉంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ మార్కెట్లో 4- సిలిండర్ పెట్రోల్ ఇంజన్ కోసం వెతుకుతున్న వారికి ఇది బెస్ట్. అయితే స్విఫ్ట్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇది ఎంటీ, ఏఎంటీ రెండు వెర్షన్లలో కూడా చాలా సమర్థవంతంగా పని చేస్తుంది కాబట్టి మీరు పవర్, ఎకానమీ మిశ్రమం కోసం చూస్తున్నట్లయితే, 2024 స్విఫ్ట్ బెస్ట్ ఆప్షన్.

# బడ్జెట్ కార్ల రంగంలో విప్లవం.. భారత్‌లో నయా కారు రిలీజ్ చేస్తున్న టాటా



టాటా మోటార్స్ భారతీయ మార్కెట్లో ఆల్ట్రోజ్ రేసర్‌ను విడుదల చేయడానికి వేదికను సిద్ధం చేస్తోంది. అయితే ఈ వార్తను ఆ కంపెనీ అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ ప్రెజెంటేషన్‌కు సంబంధించిన లీకైన చిత్రం ప్రకారం భారతీయ వాహన తయారీదారు జూన్ ప్రారంభంలో కొత్త కారును విడుదల చేయనున్నారని తెలుస్తుంది. ఈ కారు ఇండియన్ మార్కెట్లో విక్రయిస్తున్న ఆల్ట్రోజ్ హ్యాచ్‌బ్యాక్‌కు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ అని గమనించాలి. బ్రాండ్ ఈ కారును రెండుసార్లు ప్రదర్శించింది. ఆటో ఎక్స్పో 2023లో ఒకసారి, ఈ సంవత్సరం భారత్ మొబిలిటీ షోలో కూడా ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో టాటా ఆల్ట్రోచ్ న్యూ వేరియంట్ గురించి వివరాలను తెలుసుకుందాం. టాటా ఆల్ట్రోజ్ రేసర్ డ్యూయల్-టోన్ పెయింట్ స్కీమ్‌తో వస్తుంది. ఈ కారు బోనెట్, కారు పైకప్పు మధ్యలో రెండు చారలు ఉంటాయి. దాని ప్రత్యేక గుర్తింపులో భాగంగా కారు గ్రిల్, కొత్త అల్లాయ్ వీల్స్ కోసం కొత్త డిజైన్తో ఫెండర్లపై 'రేసర్' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ కారు లెథరెట్ అప్హోలరీని పొందుతుంది. ఇది డ్యాష్ బోర్డ్లో కాంట్రాస్ట్ స్టిచింగ్, కలర్ యాక్సెంట్ ద్వారా ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ అంశాలన్నీ కారుకు సంబంధించిన స్పోర్టీ అనుభూతిని జోడించడానికి ఉపయోగించబడ్డాయి. సాంకేతికత వైపు హ్యచ్బ్యాక్లో 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్ప్లే, ఈఎస్సీ ప్రామాణిక ఫీచర్ వంటి అధునాతన ఫీచర్లతో వస్తుంది. 10.25 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వాయిస్-అసిస్టెడ్ సన్రూఫ్ ఉంటాయి. ఈ కారులో ఆరు ఎయిర్ బ్యాగ్లు ఉంటాయి. భవిష్యత్ లో బ్రాండ్ ఈ ఫీచర్లను సాధారణ వేరియంట్లకు ఫార్వార్డ్ చేసే అవకాశం ఉంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్లో 1.2 లీటర్ మూడు సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. దీనిని బ్రాండ్ నెక్సాన్లో ఉపయోగిస్తుంది. ఈ పవర్ యూనిట్ దాని పనితీరులో గరిష్టంగా 120 హెచ్‌పీ శక్తిని, 170 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇండియన్ మార్కెట్లో విక్రయించే ఆల్ట్రోజ్ ఐటర్బో కంటే 10 హెచ్‌పీ, 30 ఎన్ఎంమ్ ఎక్కువ. ఈ కారుకు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ చక్రాలకు శక్తిని బదిలీ చేయడానికి 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌ను ఉపయోగిస్తుంది.

# బంగారం కొనే వారికి అలెర్ట్.. ఆ పథకాల్లో పెట్టుబడితో బంగారం కంటే మరిన్ని లాభాలు



భారతదేశంలో బంగారం కొనుగోలు అనేది తారాస్థాయిలో ఉంది. ముఖ్యంగా భారతదేశంలో బంగారంలో పెట్టుబడి అనేది కేవలం మహిళలు ధరించేలా నగల రూపంలోనే చేస్తారు. పెట్టుబడి అంశంలో చాలా మంది పెట్టుబడికి దూరంగా ఉంటారు. ఇప్పటికే అక్షయ తృతీయ వెళ్లి ఐదు రోజులైనా బంగారం షాపుల దగ్గర సందడి కనిపిస్తుంది. అయితే పెట్టుబడి అంశానికి వచ్చేసరికి బంగారం కంటే అధిక రాబడినిచ్చే చాలా పథకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్నమెంట్ గోల్డ్ కొనేవారు తరుగు, మజూరీ విషయంలో చాలా నష్టపోతున్నారు. కాబట్టి బంగారంపై పెట్టుబడి పెట్టే వారికి అందుబాటులో ఉన్న టాప్ పెట్టుబడి పథకాల గురించి వివరాలను తెలుసుకుందాం. రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం విపరీతమైన పెరుగుదలతో పాటు రూపాంతరాన్ని చూసింది. ఇప్పుడు దాని సృష్టి, భద్రత తప్ప మరేమీ కోరుకోని వారు చాలా లాభదాయకమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాల్లో మూలధనం లేదా విలువ పెరుగుదల కచ్చితంగా ముఖ్యమైంది. ప్రాపర్టీ డెవలప్‌మెంట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు సహజంగా జరిగే కారణంగా ఆస్తి విలువల ప్రశంస దాదాపు ఎల్లప్పుడూ పెద్ద నగరాలతో ముడిపడి ఉంటుంది. పెట్టుబడిదారులు పెట్టుబడిపై సానుకూల రాబడిని ఆశించవచ్చు. అద్దె ఆస్తిలో పెట్టుబడి నిస్సందేహంగా ఒక సాధారణ ఆదాయ వనరు కోరుకునే వ్యక్తుల కోసం అద్దె ఆస్తి పెట్టుబడి అత్యంత లాభదాయకమైన అంశం. అయినప్పటికీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇది సరైన నిర్ణయం అయితే మాత్రమే అవుతుంది. మీరు స్థలం, ఆస్తి ధరలు, డెవలపర్ విశ్వసనీయత, దీర్ఘకాలిక రాబడి సంభావ్యత వంటి అన్ని శ్రద్ధలను పూర్తి చేశారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడి భారతదేశంలో పెట్టుబడిదారులకు బంగారం చాలా ఇష్టమైంది. ఇది డైవర్సిఫికేషన్ అవసరమని సూచిస్తుంది. అంతేకాకుండా రిస్క్ అంశాలను తెలుసుకోవడం, పరిగణనలోకి తీసుకోవడం తగిన పెట్టుబడి ఎంపికలు ముఖ్యం. మ్యూచువల్ ఫండ్స్ ప్రత్యామ్నాయంగా మీరు మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలనుకోవచ్చు. ఇది మీ కోసం మీ పెట్టుబడులను నిర్వహించే, మీకు అవసరమైన వైవిధ్యతను అందించే నిపుణుల నైపుణ్యాన్ని పొందేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది. విభిన్న మ్యూచువల్ ఫండ్ పథకాలతో మదుపరులు వీటిని ఎంచుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్, ఆశించిన రాబడి రేటుకు అనుగుణంగా సరిపోతాయి. ఫిక్స్డ్ డిపాజిట్లు మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే వారు బాండ్లు, ఫిక్స్డ్ డిపాజిట్లు వంటి రుణ సాధనాలలో అధిక స్థిర రాబడిని ఇష్టపడతారు. ఈక్విటీ పెట్టుబడుల కంటే తక్కువ రిస్క్ స్థాయిలు ఉంటాయి.

# వ్యాపారం

## కారు లోన్ రీపేమెంట్ విషయంలో ఇబ్బందిపడుతున్నారా?

## ఈ టిప్స్ పాటిస్తే ఈజీ రీపేమెంట్




కారును కొనుగోలు చేయడం అనేది చాలా మంది జీవితాల్లో ఓ మైలురాయిగా ఉంటుంది. తరచుగా కారు రుణాల ద్వారా సులభతరం చేస్తారు. కారు రుణం తీసుకోవడం సర్వసాధారణమైనప్పటికీ రుణగ్రహీతలు తమ కారు లోన్‌లను ముందుగా చెల్లించడం వల్ల వడ్డీ ఖర్చులను ఆదా చేయడానికి, ఆర్థిక స్వేచ్ఛను త్వరగా పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా పరిగణించాలి. ప్రీపేమెంట్ విషయానికి వస్తే చాలా మంది తరచుగా గృహ రుణాల గురించి ఆలోచిస్తారు. కానీ కారు రుణాలు కూడా ముందస్తుగా చెల్లించి మీ మొత్తం ఆర్థికంగా మీరు స్థిరంగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కారు రుణాలను పొందే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే లోన్ రీపేమెంట్ ఈజీ అవుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కారు రుణాలను ముందస్తుగా చెల్లించడానికి అవసరమైన చిట్కాలను ఓ సారి తెలుసుకుందాం. ముందస్తు చెల్లింపు నిబంధనలు ఏదైనా ముందస్తు చెల్లింపు చేయడానికి ముందు ప్రీపేమెంట్ నిబంధనలు, షరతులను అర్థం చేసుకోవడానికి మీ కారు రుణ ఒప్పందాన్ని జాగ్రత్తగా సమీక్షించాలి. కొంతమంది రుణదాతలు ప్రీపేమెంట్ పెనాల్టీలు లేదా ఛార్జీలను విధిస్తారు. ప్రత్యేకించి మీరు లోన్ పదవీకాలం ప్రారంభంలో గణనీయమైన మొత్తాన్ని ముందుగా చెల్లిస్తే ఈ చార్జీల బాదుడు అధికంగా ఉంటుంది. ఈ నిబంధనలను తెలుసుకోవడం వల్ల మీరు ముందస్తు చెల్లింపు వ్యూహాల ఖర్చు ప్రభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఆర్థిక పరిస్థితి మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం ద్వారా ప్రీపేమెంట్ కోసం మీకు మిగులు నిధులు అందుబాటులో ఉన్నాయో? లేదో? నిర్ణయించుకోవాలి. కార్ లోన్ ప్రీపేమెంట్ కోసం నిధులను కేటాయించే ముందు అత్యవసర పొదుపులు, ఇతర బకాయిలు, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలు వంటి అంశాలను పరిగణించాలి. ముందస్తు చెల్లింపు మీ మొత్తం ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయదని నిర్ధారించుకోవాలి. విండ్ ఫాల్స్ ఉపయోగం బోనస్‌లు, పన్ను రీఫండ్స్ లేదా వారసత్వాలు వంటి విండ్‌ఫాల్‌లను స్వీకరిస్తే కారు లోన్ ప్రీపేమెంట్ కోసం కొంత భాగాన్ని కేటాయించవచ్చు. ఊహించని నిధులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం వల్ల మీ లోన్ అసలు, మొత్తం వడ్డీ భారాన్ని తగ్గించవచ్చు. ఇలాంటి ర్యలు రుణాన్ని వేగంగా చెల్లించడంలో మీకు సహాయపడుతుంది. పాక్షిక ముందస్తు చెల్లింపులు మీ రుణాన్ని పూర్తిగా చెల్లించడం ఎల్లప్పుడూ అవసరం లేదు. మీరు పార్ట్ పేమెంట్ కూడా చేయవచ్చు. తద్వారా పెద్ద రుణ మొత్తాల నుంచి మిమ్మల్ని మీరు విడిపించుకోవచ్చు. పొదుపు వర్సెస్ పెట్టుబడి రాబడి ముందస్తు చెల్లింపుపై నిర్ణయం తీసుకునే ముందు ముందస్తు రుణం మూసివేత నుండి సంభావ్య వడ్డీ పొదుపులను అదే మొత్తాన్ని వేరే చోట పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు సంపాదించగల రాబడితో సరిపోల్చండి. రిస్క్, రాబడి, లిక్విడిటీ ఆధారంగా పెట్టుబడి ఎంపికలను మూల్యాంకనం చేసి మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోండి. రుణదాతతో చర్చలు జరపండి ముందస్తు చెల్లింపు ఎంపికలు, ఏవైనా అనుబంధ ఛార్జీల గురించి చర్చించడానికి మీ రుణదాతతో పరస్పర చర్చలు కొనసాగించడం ఉత్తమం. కొన్ని సందర్భాల్లో, రుణదాతలు ముందస్తు చెల్లింపు ఛార్జీలపై మినహాయింపులు లేదా తగ్గింపులను అందించవచ్చు. ప్రత్యేకించి దీర్ఘకాలిక కస్టమర్‌లు లేదా మంచి రీపేమెంట్ ట్రాక్ రికార్డ్‌లు ఉన్నవారికి ఈ చర్యలు దోహదం చేస్తాయి. చర్చలు మొత్తం ముందస్తు చెల్లింపు ఖర్చులను తగ్గించడంలో సహాయపడతాయి.

## పెన్షనర్లకు కేంద్రం గుడ్ న్యూస్.. సమస్యలన్నింటికీ ఒకేచోట పరిష్కారం..




అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికత మనిషికి అన్ని అంశాల్లోనూ మేలు చేస్తోంది. అన్ని రంగాల్లోనూ ఆధునిక టెక్నాలజీ వినియోగంలోకి రావడంతో వినియోగదారులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పుడు పెన్షనర్లకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ ను ప్రారంభించింది. పెన్షనర్ల అన్ని అవసరాలు, సమస్యలు ఒక్క చోటే పరిష్కారం లభించనుంది. ఇంతకీ ఏంటీ ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్? దీనిలో ఏముంటుంది? దీనితో పెన్షనర్లకు ఒరిగే ప్రయోజనాలు ఏమిటి? తెలుసుకుందాం రండి.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అంటే.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అనేది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ఒక సమగ్ర డిజిటల్ ప్లాట్ఫారమ్. పెన్షన్ సేవలను డిజిటలైజ్ చేయడమే ఈ పోర్టల్ లక్ష్యం అని పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమ శాఖ (డీఓపీపీడబ్ల్యూ) వెల్లడించింది. ఇది పింఛనుదారులకు వివిధ పెన్షన్- సంబంధిత సౌకర్యాలను యాక్సెస్ చేయడానికి యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్ ఫేస్ ను అందిస్తుంది. పోర్టల్ ఎలా పనిచేస్తుందంటే.. ఐదు బ్యాంకుల పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను ఒకే విండోలో ఏకీకృతం చేయడం ద్వారా, పోర్టల్ పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ నిర్వహణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ పోర్టల్ ముఖ్య ఫీచర్లను పరిశీలిస్తే.. ఈ పోర్టల్ వల్ల పదవీ విరమణ పొందినవారు తమ నెలవారీ పెన్షన్ స్లిప్పులను సౌకర్యవంతంగా యాక్సెస్ చేయడానికి, లైఫ్ సర్టిఫికెట్ల స్థితిని తనిఖీ చేయడానికి, ఫారమ్ 16 ను సమర్పించడానికి, చెల్లించిన బకాయిల స్టేట్ మెంట్ లను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన బ్యాంకులతో ఇంటిగ్రేషన్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకుల నుంచి పెన్షన్ పోర్టల్ ను భవిష్య పోర్టల్ తో అనుసంధానించారు. దీని వల్ల పెన్షనర్లకు అదనపు మరింత అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. భవిష్య ప్లాట్ఫారమ్ మేలు..భవిష్య ప్లాట్ఫారమ్ అనేది ఈ పెన్షనర్ల ఇంటిగ్రేటెడ్ పోర్టల్లో అంతర్భాగం. ఇది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు విధానాల ఎండ్-టు-ఎండ్ డిజిటలైజేషన్‌ను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్ఫారమ్ పదవీ విరమణ చేసిన వారి పనిని సులభతరం చేసే అనేక లక్షణాలను అందిస్తుంది. ఎలక్ట్రానిక్ ఫార్మాట్లో పెన్షన్ చెల్లింపు ఆర్డర్ (పీపీఓ) జారీకి పెన్షన్ ఫారమ్లను ఆన్లైన్లో సమర్పించడాన్ని కలిగి ఉన్న పారదర్శక పెన్షన్ మంజూరు ప్రక్రియ కోసం ప్లాట్ఫారమ్ రూపొందించబడింది. దీని వల్ల పదవీ విరమణ పొందిన వారికి ఎస్ఎంఎస్ లేదా ఈ-మెయిల్ ద్వారా వారిపెన్షన్ మంజూరు పురోగతిపై సకాలంలో నవీకరణలు అందుతాయి. ఈ పోర్టల్లో సీపీఈఎన్జీఆం ఏఎంఎస్‌ను కూడా కలిగి ఉంది. ఇది పెన్షనర్ల సమస్యలను పరిష్కరిం చేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ.

# చందన

# మహిళా ఎన్ఆర్ఐ 'చెత్త' బిజినెస్.. రూ.1000 కోట్లు టార్గెట్



ఉన్నత చదువులు చదువుకుంది. కానీ ఆశించిన ఉద్యోగమేదీ రాలేదు. రిస్క్ చేయాల్సిందే అని నిర్ణయించుకుంది. ఆ నిర్ణయమే ఆమెను రూ. 800 కోట్ల కంపెనీకి అధిపతిగా మార్చింది. గట్టి కృషి, పట్టుదలతో వ్యాపార వేత్తగా రాణిస్తోంది. ఎంతోమంది మహిళా పారిశ్రామిక వేత్తలకు, పర్యావరణవేత్తలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త, పూనమ్ గుప్తా స్ఫూర్తిదాయక గాథను తెలుసుకుందాం రండి..! ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త పూనమ్ గుప్తా ఢిల్లీలో 1976, ఆగష్టు 17న ఢిల్లీలో పుట్టింది. లేడీ ఇర్విన్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం. ఆ తర్వాత, ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్, ఢిల్లీ %ఖీూ=జు% స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, హాలెండ్‌లోని మాస్ట్రిక్ట్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఇంటర్నేషనల్ బిజినెస్ అండ్ మార్కెటింగ్‌లో ఎంబీఏ పట్టాలు పుచ్చుకుంది. 2002లో వివాహం కావడంతో భర్త పునీత్ గుప్తాతో కలిసి స్కాట్లాండ్‌కు వెళ్లారు. స్కాట్లాండ్‌లో ఆమెకు ఉద్యోగం దొరక లేదు. అర్హతలున్నప్పటికీ, పదేపదే తిరస్కరణలను ఎదుర్కొంది. సాధారణంగా ఎన్ఆర్ఐలకు ఎదురయ్యే అనుభవమే ఇది. ఇదే సమయంలో అనారోగ్యంతో తల్లి అకాల మరణం ఆమెను మరింతషాక్‌కు గురిచేసింది. అయినా ఎక్కడా నిరాశ చెందకుండా విభిన్నంగా ఆలోచించింది. వ్యాపారంవైపు అడుగులు వేసింది. అలా 2003లో స్కాట్లాండ్‌లోని కిల్మాకోమ్‌లోని కేవలం రూ. లక్ష పెట్టుబడితో పర్యావరణ స్పృహతో, రీసైకిలింగ్ బిజినెస్ పీజీ పేపర్ కంపెనీ లిమిటెడ్‌ను స్థాపించింది. స్క్రాప్ పేపర్‌ను రీసైక్లింగ్ చేయాలనే ఆలోచనతో స్కాటిష్ ప్రభుత్వ అనుమతి తీసుకొని మరీ దీన్ని స్థాపించింది. మొదటి రెండేళ్లు పూనమ్ ఒంటరిగానే పనిచేసింది. రెండేళ్ల తర్వాత, ఒక స్నేహితుడు ఆమెతో పార్ట్ టైమ్ ప్రాతిపదికన చేరాడు. వ్యాపారం విస్తరించడంతో భర్త రూ. 1.5 కోట్ల ప్యాకేజీతో కంపెనీలో చేరడం విశేషం. యూకేలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పేపర్ కంపెనీలలో ఒకటిగా ఉంది. ఈ కంపెనీ ప్రస్తుతం ఏడాదికి 800 కోట్ల టర్నోవర్‌ను కలిగి ఉంది. ముఖ్యంగా యూరప్, అమెరికాలోని కంపెనీల నుంచి చిత్తు కాగితాలను కొనుగోలు చేసి, దాన్నుంచి మంచి నాణ్యమైన కాగితాన్ని కూడా తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతిచేస్తుంది. ఇలా పీజీ పేపర్ ప్రపంచంలోని 53 దేశాల నుండి వస్తువులను దిగుమతి, ఎగుమతులను చేస్తుంది. పీజీ కంపెనీ ఉత్పత్తులను తొలుత ఎగుమతి చేసింది ఇండియాకే. ఇక్కడితో ఆగిపోలేదు. హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్. మెడికల్‌తో సహా ఐటీ రంగంలోకి కూడా ప్రవేశించింది. దాదాపు 350 మంది ఉద్యోగులతో స్కాట్లాండ్ ప్రధాన కార్యాలయం వేదికగా తన సేవల్ని అందిస్తోంది. 7 దేశాలలో ఉన్న అనేక కార్యాలయాలతో 9 కంపెనీలున్నాయి. రానున్న కాలంలో పీజీ పేపర్ ఆదాయం రూ. 1000 కోట్లను అధిగమించాలనేది పూనమ్ గుప్తా టార్గెట్. పీజీ పేపర్ సీఈవో, యూకేలో ఉమెన్స్ ఎంటర్‌ప్రైజ్ స్కాట్లాండ్ అంబాసిడర్, అత్యంత గుర్తింపు పొందిన పారిశ్రామిక వేత్తలలో ఒకరు, యూ?కే-ఇండియా సంబంధాలలో అత్యంత ప్రభావవంతమైన 100 మంది నాయకులలో ఒకరిగా పేరొందారు పూనమ్. స్థానిక, జాతీయ , అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలకు వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తారు. భారత్‌లోని యువతుల విద్యకోసం, మహిళలను సాధికారతకు తప్పకుండా మద్దతు నిస్తున్న గొప్ప దాత కూడా. ఈమెకు ఇద్దరు కుమార్తెలు సాన్వి, అన్య, "వ్యాపారం చేయాలనే ఆలోచన మాత్రమే సరిపోదుబీ రంగంలోకి దిగాలి. పరిశోధన చేయాలి, ఎక్కడో ఒక చోట మొదలు ప్రారంభించండి లక్ష్యాలకు కట్టుబడి ఉండండి. అలాగే మీ లాభాలను కంపెనీకి తిరిగి ఇవ్వడం మర్చిపోవద్దు" – పూనం గుప్తా



## యూఎస్‌లోనే అత్యంత సంపన్న మహిళగా..ఏకంగా రూ. 75 వేల కోట్లు..!

భారతదేశంలోనే పుట్టి, పెరిగిన ఒక మహిళ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడే అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించింది. ఆహర్నిశలు కష్టపడి కంపెనీని వృద్ధిలోకి తీసుకొచ్చింది. యూఎస్‌లోనే అత్యంత పిన్నవయస్కురాలైన మహిళా ?వ్యాపారవేత్తగా నిలవడమే గాక ఫోర్బ్స్‌లో కూడా చోటు దక్కించుకుంది. ఎవరీమె అంటే.. భారత్‌కి చెందిన నేహా నారే?డే పుట్టింది, పెరిగింది పూణేలోనే. ఆ తర్వాత యూఎస్‌లోని జార్జియా టెక్‌లో కంప్యూటర్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. అక్కడే లింక్డ్ఇన్, ఒరాకిల్ వంటి కంపెనీల్లో పనిచేసి కాన్ఫ్లూయెంట్ అనే కంపెనీని స్థాపించింది. ప్రారంభంలో గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ అనతి కాలంలోనే రూ. 75 వేల కోట్ల టర్నోవర్‌తో దూసుకువెళ్లడం ప్రారంభించింది. అలా నేహా అత్యంత పిన్న వయస్కురాలైన పారిశ్రామిక వేత్తగా, అమెరికాలో ఎనిమిదొవ అత్యంత సంపన్న మహిళగా అవతరించింది. చిన్నతనంలో తాను ఇందిరా గాంధీ, కిరణ్‌బేడి, ఇంద్రానూయి వంటి ప్రముఖులు గురించి చదవడం వల్ల విజయవంతమైన వ్యాపారవేత్తగా రాణించగలిగానని చెబుతోంది. ఆమె కంపెనీ పబ్లిక్‌గా మారిన తర్వాత 2021 నాటికల్లా రూ. 13 వేల కోట్లకు చేరుకుంది. అనూహ్యంగా ఆమె సంపద 2022లో దారుణంగా పడిపోయి దాదాపు రూ. 8 వేల కోట్ల నష్టాన్ని నష్టాలను చవిచూసింది. అయినప్పటికీ మళ్లీ కంపెనీని లాభాల బాటపట్టించింది. ప్రస్తుతం నేహా కంపెనీ నికర విలువ ఏకంగా రూ. 75 వేల కోట్లు. అంతేగాదు మార్చి 2023లో నారే?డ్ మోసాలను గుర్తించే సంస్థ ఓస్కిలార్ అనే కొత్త కంపెనీను కూడా స్థాపించింది. అంతేగాదు ఫోర్బ్స్ మ్యాగ్జైన్‌లో స్వీయ సంపన్న మహిళల జాబితాలో నేహా చోటు దక్కించుకోవడం విశేషం.

# వెల్లుల్లితో మొటిమలు మటుమాయం? నిపుణులు ఏమంటున్నారు?



వెల్లుల్లి గురించి దాదాపు తెలియని వారుండరు. మరో విధంగా చెప్పాలంటే వెల్లుల్లి లేని మసాలా వంట ఉండదు. కొంతమందికి వెల్లుల్లి వాసన నచ్చనప్పటికీ, అల్లంవెల్లుల్లి మిశ్రమం వేసిన తరువాత ఏ రెసిపీ అయినా రుచి రెట్టింపు అవ్వడమేకాదు వాసన కూడా ఘుమ ఘుమ లాడాల్సిందే. వెల్లుల్లి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే సౌందర్య పోషణగా కూడా పనిచేస్తుందంటారు. మరి ఈ విషయంలో నిపుణులు ఏమంటున్నారో చూద్దాం. ఆరోగ్యానికి వెల్లుల్లి సంజీవని: ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. దీనిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల, మధుమేహం, బీపీ నియంత్రణలో ఉంటాయి. శరీరంలోని ఎర్రరక్తకణాలు వెల్లుల్లిలో ఉండే సల్ఫైడ్స్‌ను హైడ్రోజన్ సల్ఫైడ్ గ్యాస్‌గా మారుస్తుంది. ఈ గ్యాస్ రక్తపోటును నియంత్రిస్తుంది.అందేకాదు ఇది చర్మాన్ని కాపాడుతుంది. మొటిమలు, యాక్నె, నల్లమచ్చలు వంటివి బాధిస్తున్నా, చర్మం మెరవాలన్నా పచ్చి వెల్లుల్లి మంచి ఉపశమనంగా పనిచేస్తుంది.వెల్లుల్లికి రక్తాన్ని శుద్ధిచేసే గుణం ఉంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఖాళీ కడుపుతో నాలుగు వెల్లుల్లి రెబ్బలు తినటం వల్ల మధుమేహాన్ని నయం చేస్తుంది. అలాగే రోజుకు కొన్ని వెల్లుల్లి రెమ్మలు తింటే జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే బరువు తగ్గవచ్చట. వెల్లుల్లి జీర్ణాశయంలోని ఎంజైములను ఉత్తేజపరచడం వల్ల బరువు తగ్గుతారు. కొవ్వును కరిగించడంలో వెల్లుల్లికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. మ్యాజిక్ క్యూర్.. పచ్చి వెల్లుల్లి మొటిమలకు మ్యాజిక్ క్యూర్‌గా పనిచేస్తుందని ఇటీవల ఒక .బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్ ఇన్‌స్టా వీడియో వైరల్ అయిందితన 'రాత్రిపూట చర్మ సంరక్షణ దినచర్య'లో భాగంగా పచ్చి వెల్లుల్లి రెబ్బను తీసుకొని నేరుగా తీసుకుంది. పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం చాలా మొండి సిస్టిక్ మొటిమలకు కూడాపనిచేస్తుందని కొంతమంది పేర్కొన్నారు. కొంతమంది కూడా సానుకూలంగా స్పందించగా మరికొందరు మాత్రం తమ సమస్యమరింత ఎక్కువైందని కమెంట్ చేయడం గమనార్హం.

## అరటి ఆకులతో హల్వా ట్రై చేశారా?

హల్వా అంటే ఎవరికి ఇష్టం ఉండదు. అలాంటి హల్వాని సంప్రదాయ పద్ధతిలోనే కాకుండా వివిధ పండ్లతో, కూరగాయాలతో చేయటం చూశాం. ఎన్నో రకాల మేళవింపులతో కూడిన హల్వాలను రుచి చూశాం. అయితే ఇలా ఆకులతో చేసే హల్వాని మాత్రం చూసి ఉండరు. అందులోనూ అరటి ఆకులతో చేయడం గురించి విన్నారు. ఎలా చేస్తారంటే..అత్యంత ప్రజాధరణ పొందిన స్వీట్సలో హల్వా ఒకటి. దాని రుచే అదిరిపోతుంది. అలాంటి హల్వాని ఆకులతో చేయడం ఏంట్రాబాబు అనుకుంటున్నారా..!. అందుకు సంబంధించిన ఆసక్తికర వీడియో ఒకటి నెట్టింట చక్కెర్లు కొడుతోంది. అందులో ఓక వ్యక్తి ఈ వైరైటీ హల్వాని చేసి చూపించాడు. అతను అరటి ఆకులను చక్కగా శుభ్రం చేసి మధ్యలోని కాండాన్ని తొలగించాడు. ఆ తర్వాత ఆకులన్నింటిని చక్కగా చదును చేసి రోల్ చేశాడు. ఇక దాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేశాడు. వాటన్నింటిని మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేసి జ్యూస్‌లా. ఆ తర్వా స్టవ్‌పై కడాయి పెట్టి నెయ్యి వేసి, అందులో ఈ జ్యూస్‌ని వేసి పచ్చి వాసన పోయి దగ్గర పడేలా మరిగించాడు. ఆ తర్వాత పంచాదర కలిపి మరింత దగ్గర పడేలా చేశాడు. ఈలోగా కార్న్‌ఫ్లోర్‌ని చక్కగా నీటిలో కలిపి పేస్ట్ చేసుకున్న మిశ్రమాన్ని ఈ మిశ్రమంలో కలపాడు. ఇకి హల్వాల దగ్గర పడుతుందనంగా డ్రైఫ్రూట్స్‌తో అలంకరించాడు. చివరిగా ఆ హల్వాని టేస్ట్ చేసి వ్యక్తి పైకి బాగుందని అన్నా..అతని ఎక్స్‌ప్రెషన్స్ మాత్రం బాలేదన్నట్లు ఇబ్బందికరంగా ఉన్నాయి. దీంతో నెటిజన్లు బాస్ ఏంటి చెత్త ప్రయోగాలు..బాగుందంటూ హావభావాలు వేరేలా ఉన్నయేంటీ అని చివాట్లు పెడుతూ పోస్టులు పెట్టారు.

# 'ఏదైనా చేయాలి.. అది ఇతరుల కంటే భిన్నంగా ఉండాలి'..



కల ఉన్న చోట కష్టం ఉంటుంది. 'మరింత కష్టపడతాను' అంటూ ముందుకువెళ్లాలి. లక్ష్యం ఉన్న చోట సవాలు ఎదురొస్తుంది. సర్కియైన జవాబు చెప్పి ఆ సవాలును వెనక్కి పంపించాలి. ఇందుకు నిలువెత్తు ఉదాహరణ శృతి మల్హోత్రా. జార?ండ్‌లోని రాంచికి చెందిన శృతి ఎన్నో చిన్న బ్రాండ్‌లను పెద్ద సక్సెస్ చేసింది. సక్సెస్‌కు సర్కియైన అడ్రస్‌గా పేరు తెచ్చుకుంది. శృతి మల్హోత్రా బాల్యంలోకి వెళితే..ప్రతిరోజు రాత్రి నలుగురు అక్కాచెల్లెళ్లు వార్తలు వినడానికి రేడియో ముందు కూర్చునేవారు. కొత్త విషయాలు, ఆసక్తికరమైన విషయాలను రూల్ నోట్ ?ుడ్‌లో రాసుకునేవారు. మరుసటి రోజు తండ్రితో వాటి గురించి చర్చించేవారు. తండ్రి వాటి గురించి మరిన్ని కొత్త విషయాలు వివరంగా చెప్పేవాడు. శృతి తండ్రి పిల్లలకు తరచుగా చెప్పే మాట.. 'స్వతంత్రంగా ఉండండి' 'పెద్ద కలలు కనడానికి వెనకాడ వద్దు' 'ఈ ప్రపంచంలో మీకు అత్యున్నత స్నేహితుడు.. విద్య' తండ్రి మాటలు అక్షరాలా ఆచరించడం వల్లే పదిమందీ మెచ్చుకునే స్థాయికి ఎదిగింది శృతి మల్హోత్రా. మిషనరీ స్కూల్ నుంచి దిల్లీ యూనివర్శిటీలో చదువుకోవడం వరకు 'స్వతంత్రంగా ఉండడం' అనే లక్షణాన్ని ఎప్పుడూ వదులుకోలేదు. దీనివల్ల ఆమె చాలామందికి'రెబెల్'గా కనిపించేది. 'ఏదైనా చేయాలి. అది ఇతరుల కంటే భిన్నంగా ఉండాలి' అనే లక్ష్యాన్ని కాలేజీ రోజుల్లోనే నిర్దేశించుకుంది మల్హోత్రా. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో చదువు పూర్తయిన తరువాత ఫ్యాషన్ కంపెనీ 'బెనెటన్'తో ప్రొఫెషనల్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. నైకీ, ప్లానెట్ స్పోర్ట్స్‌లో కూడా అద్భుతమైన ఇన్నింగ్స్‌ను ప్రదర్శించింది. స్థూలంగా చెప్పాలంటే ఫ్యాషన్, లైఫ్ స్టైల్ జైనింగ్‌లలో ప్రత్యేకమైన పేరు తెచ్చుకుంది. 2007లో ఎథికల్ బ్యూటీబ్రాండ్ 'ది బాడీ షాప్'లో చేరింది. ఇది తన ప్రయాణ గతిని మార్చేసింది. రిటైల్, సేల్స్, డిస్ట్రిబ్యూషన్‌లలో అడుగుడుగునా పురుషాధిక్యత కనిపించే కాలంలో మహిళలు అడుగు వేసి నిలదొక్కుకోవడం అంత సులభం కాదు. 'వేరే వారి కంటే ఒక మెట్టుకింద ఉండడానికి నేను ఎప్పుడూ ఇష్టపడలేదు. సవాలుగా తీసుకున్నాను. రెట్టింపు కష్టపడ్డాను' అంటుంది మల్హోత్రా. ఆ కాలంలో బ్యూటీప్రొడక్ట్స్‌కు సంబంధించిన రిటైల్ బిజినెస్ ఫార్మసీ, డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లలో మాత్రమే కనిపించేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'జీరో నుంచి ప్రయాణంప్రారంభించాను' అంటుంది మల్హోత్రా. 'ఈ రంగాన్ని ఎందుకు ఎంచుకున్నావు?' అనే సన్నాయి నొక్కుల నుంచి 'ఈ రంగంలో పెద్ద పేరున్న మహిళ' అనే ప్రశంస వరకు శృతి మల్హోత్రా ఎంతో ప్రయాణం చేసింది. ఎన్నో పాఠాలు నేర్చింది. ఎందరికో గుణపాఠాలు చెప్పింది. 'క్వెస్ట్ రిటైల్' గ్రూప్ సీయీవోగా ఎంతో పేరు తెచ్చుకుంది. 'శృతి మల్హోత్రా సీయీవో మాత్రమే కాదు ఎన్నో బ్రాండ్స్‌ను విజయవంతం చేసిన డ్రైవింగ్ ఫోర్స్' అంటాడు ఫ్యాషన్ కంపెనీ లకొస్టే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీయీవో రాజేష్ జైన్. తన సక్సెస్‌కు కారణం తల్లిదండ్రులు అని చెబుతుంది మల్హోత్రా. చదువు చెప్పించడం నుంచి కలల సాధనలో వెన్నుదన్నుగా నిలవడం వరకు వారి పాత్ర ఎంతో ఉందని చెబుతోంది. 'వృత్తి జీవితంలో ఎంతోమంది మేల్ కొలీగ్స్‌తో పనిచేశాను. ఎప్పుడూ ఎవరితోటీ సమస్య రాలేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు అవకాశం లేకపోవడమే అసలు సమస్య. మహిళలకు సమానావకాశాలు కల్పించడం విషయంలో ఎన్నోసార్లు పోరాడాను' అంటుంది మల్హోత్రా. 'మీరు ఎక్కడి నుంచి వచ్చారు అనేది ముఖ్యం కాదు. మీరు ఎక్కడికి వెళుతున్నారన్నది ముఖ్యం'అనేది శృతి మల్హోత్రాకు ఇష్టమైన మాట.

## నిద్రలేమి సమస్యా? అయితే ఇలా చేయండి!

ఆరోగ్యంగా ఉండటానికి సరైన తిండి, శరీరానికి తగిన వ్యాయామాలతో పాటు కంటినిండా నిద్ర కూడా అంతే అవసరం. అయితే కొంతమంది జీవన శైలి, మానసిక ఒత్తిడి కారణంగా సరిగా నిద్రపోవడం లేదు. అటువంటి వారు నిద్రమాత్రలకు బదులు ఆరోగ్య నిపుణులు సూచించిన కొన్ని పండ్లు తీసుకుంటే సరిపోతుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్య నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా కూడా శరీరాన్ని రక్షించుకోవచ్చు.అరటి పండు..నిద్రలేమితో బాధపడుతున్న వారు పడుకునే సమయంలో అరటిపండును తీసుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిపండులో ఉండే గుణాలు శరీరంలోని ఒత్తిడిని సులభంగా తగ్గించి నిద్రను మెరుగుపరిచేందుకు సహాయపడతాయి. అంతేకాకుండా జీర్ణ వ్యవస్థను కూడా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈరోజు అరటి పండ్లతోపాటు చెర్రీలను కూడా తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కొంతమంది తరచుగా నిద్ర పోయినట్లే పోయి మేల్కొంటారు. అయితే ఇలాంటివారు చెర్రీస్‌తో తయారు చేసిన రసాన్ని తాగడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు. అంతేకాకుండా ఈ రసాన్ని తాగడం వల్ల చర్మం కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది.నిద్రను మెరుగుపరిచేందుకు పైనాపిల్ జ్యూస్ ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి నిద్రలేని సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఈ జ్యూస్‌ను తీసుకోవాలి. పైనాపిల్‌లో మెలటోనిన్, విటమిన్ సి, మెగ్నీషియం అధిక పరిమాణంలో లభిస్తాయి. కాబట్టి ప్రతిరోజు దీనితో జ్యూస్‌ని తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుంది. బొప్పాయి.. బొప్పాయిలో విటమిన్ సి, ఇ, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాలు హాయిగా నిద్ర పోయేలా చేస్తాయి. నిద్ర లేమి సమస్యలతో ఇబ్బంది పడేవారు రాత్రి పూట బొప్పాయి తింటే మంచి ఫలితం ఉంటుంది.



# బయట అనుకునేవన్నీ నిజాలు కావు..
## రిటైర్‌మెంట్‌పై భారత బౌలర్ అశ్విన్

భారత స్టార్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ ఆస్ట్రేలియా టూర్‌లో అనూహ్యంగా రిటైర్‌మెంట్ ప్రకటించి అందరికీ షాకిచ్చాడు. అయితే ఆయనకు అవమానం జరగడంవల్లే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. మాజీ క్రికెటర్‌లు, క్రికెట్ విశ్లేషకులు కూడా నెట్టింట తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఫేర్‌వెల్ టెస్టు ఆడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వీటన్నింటిపై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందించాడు. తన రిటైర్‌మెంట్ గురించి బయట అనుకొనేవన్నీ నిజాలు కాదని, ప్రస్తుత రోజుల్లో ఫ్యాన్ వార్ అనేది ఓ రేంజ్?లో ఉందని వ్యాఖ్యానించాడు. తాను బ్రేక్ కావాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని, అందుకే ఈ సిరీస్ మధ్యలోనే బయటకి వచ్చేశానని చెప్పారు. తన రిటైర్‌మెంట్ ప్రకటన గురించి బయట రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని, అందులో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు. ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడితే బాగుండునన్న మాజీల అభిప్రాయాలపై కూడా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా ఇలాంటి ఫేర్‌వెల్ మ్యాచ్‌లకు తాను అంతగా ఇంపార్టెన్స్ ఇవ్వనని, అదేమంత ముఖ్యమైన విషయం కాదని అన్నాడు. ఒకవేళ నాకు అలాంటి ఛాన్స్ ఇవ్వాలని స్క్వాడ్‌లోకి తీసుకొని, తర్వాత సమీకరణాల కోసం తుది



జట్టు నుంచి తొలగిస్తూ సంతోషంగా ఉండగలనా అని అశ్విన్ ప్రశ్నించాడు. అభిమానుల నోట ఈయన ఇంకా ఎందుకు..? అనే మాట రాకముందే ఆటకు ముగింపు పలకడం మంచిదనుకున్నానని ఆయన చెప్పాడు.

# స్మృతి మంధాన ఫాస్టెస్ట్ సెంచరీ..
## - ప్రతీకా రావల్ 154 ఔట్.. ఐర్లాండ్ టార్గెట్ 436

రాజ్‌కోట్: భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన వన్డే క్రికెట్‌లో అరుదైన రికార్డును నమోదు చేసింది. ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడవ వన్డేలో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసింది. 70 బంతుల్లోనే ఆమె శతకాన్ని సాధించింది. దీంతో అత్యంత వేగంగా సెంచరీ మైలురాయిని అందుకున్న భారతీయ మహిళా క్రికెటర్‌గా మంధాన రికార్డు క్రియేట్ చేసింది. స్మృతి మంధాన ఇన్నింగ్స్‌లో 12 బౌండరీలు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. రాజ్‌కోట్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో స్మృతి 135 రన్స్ చేసి ఔటైంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత మహిళల క్రికెట్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 435 రన్స్ చేసింది. ఓపెనర్ స్మృతి మంధానతో పాటు మరో ఓపెనర్ ప్రతీకా రావల్ కూడా సెంచరీ కొట్టింది. ప్రతీకా రావల్ 129 బంతుల్లో 20 ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో 154 రన్స్ చేసి ఔటైంది. మంధాన, ప్రతీక తొలి వికెట్‌కు 233 రన్స్ జోడించారు. భారత మహిళల జట్టు 435 రన్స్ చేసి .. వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన రికార్డును నమోదు చేసింది.



# చాంపియన్స్ ట్రోఫీ ఓపెనింగ్ సెర్మనీకి రోహిత్ శర్మ !

లాహోర్: చాంపియన్స్ ట్రోఫీని ఈసారి పాకిస్థాన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీ ప్రారంభోత్సవ వేడుక ఫిబ్రవరి 16వ లేదా 17వ తేదీన నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆ ఓపెనింగ్ సెర్మనీ ఈవెంట్‌కు భారత కెప్టెన్ రోహిత్ శర్మ హాజరవుతాడన్న నమ్మకం ఉందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. కెప్టెన్ల ఫోటోషూట్ కోసం ఐసీసీ షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నట్లు పీసీబీ తెలిపింది. కరాచీలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి టోర్నీ ప్రారంభంకానున్నది. అయితే ఇండియా తన మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా ఆడనున్నది. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా ఫస్ట్ మ్యాచ్‌లో తలపడనున్నది. ప్రీ టోర్నీ ఈవెంట్లకు హాజరయ్యే కెప్టెన్లు, ఆటగాళ్లు, టీం అధికారులకు వీసా జారీ చేసేందుకు అన్ని క్లియరెన్సులు ఉన్నట్లు పీసీబీ తెలిపింది. దీని ఆధారంగా భారత కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ఇతర ఆటగాళ్లు కూడా ఆ లిస్టులో ఉన్నట్లు పీసీబీ అధికారి తెలిపారు. వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్ ఆధారంగా ఓపెనింగ్ సెర్మనీ తేదీ ఫిక్స్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# స్పోర్ట్స్

## విజయ్ దేవరకొండతో సెల్ఫీ దిగిన టీమ్‌ఇండియా యువ క్రికెటర్.. ఫొటో వైరల్



రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిననూరితో కలిసి వీడి12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.

## ఫెదరర్ రికార్డును బ్రేక్ చేసిన జోకోవిచ్



**మెల్‌బోర్న్:** టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. ఓపెన్ ఎరాలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ మ్యాచ్‌లు ఆడిన ఘనతను జోకోవిచ్ దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు రోజర్ ఫెదరర్ పేరిట ఉన్న రికార్డును అతను బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో మూడవ రౌండ్‌లోకి ప్రవేశించిన జోకోవిచ్ ఈ కొత్త మైలురాయి చేరుకున్నాడు. గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీల్లో ఇప్పటి వరకు జోకోవిచ్ 430 మ్యాచ్‌లను గెలుచుకున్నాడు. ఆ జాబితాలో రోజర్ ఫెదరర్ 429 మ్యాచ్‌లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఆల్‌టైం రికార్డును బ్రేక్ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు జోకోవిచ్ చెప్పాడు. 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పై కన్నేసిన జోకోవిచ్.. ప్రస్తుతం ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో దూసుకెళ్తున్నాడు. టెన్నిస్‌ను ప్రేమిస్తాను, పోటీలను ప్రేమిస్తాను, ప్రతిసారి బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను, 20 ఏళ్లుగా గ్రాండ్‌స్లామ్ పోటీల్లో ఆడుతున్నానని, ఓడినా..గెలిచినా.. పూర్తిగా ఆటను ఆస్వాదిస్తానన్నాడు.

## ఆ ఇద్దరి ఫిట్‌నెస్‌పై ఆందోళన..
### ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ జట్టు ప్రకటన ఆలస్యం!

**ముంబై :** వచ్చే నెల మొదలుకానున్న ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం ఇప్పటికే అన్ని దేశాలూ తమ ప్రాథమిక జట్లను ప్రకటించాయి. కానీ బీసీసీఐ మాత్రం గడువు తేదీ (జనవరి 12) ముగిసినా జట్టును



ప్రకటించకపోగా తమకు మరికొంత సమయం కావాలని ఐసీసీని కోరింది. ఈనెల 18 లేదా 19న భారత జట్టును ప్రకటించే అవకాశముంది. అయితే ప్రధానంగా భారత ఏస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ ఫిట్‌నెస్ గురించి స్పష్టమైన అవగాహన లేకపోవడంతోనే జట్టు ప్రకటన ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో చివరి టెస్టులో వెన్ను నొప్పితో గాయపడ్డ బుమ్రా.. చాంపియన్స్ ట్రోఫీ నాటికి పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధిస్తాడా? లేదా? అన్నది స్పష్టత లేదు. ఇక గతేడాది స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో గాయపడి శస్త్రచికిత్స చేయించుకున్న కుల్‌దీప్ ప్రస్తుతం ఎన్‌సీఏలో పునరావాసం పొందుతున్నాడు. త్వరలోనే వీళ్ల ఫిట్‌నెస్ రిపోర్ట్ రానుందని, అది వచ్చిన వెంటనే జట్టును ప్రకటిస్తారని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.



# గేమ్‌ఛేంజర్‌కు పైరసీ కష్టాలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరికీ మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.



# 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్‌కి సిక్వెల్
## హీరో ఎవరంటే..?

గత ఏడాది 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.



# 50 ఏళ్లు పూర్తిచేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్
## వైరల్ అవుతున్న నాగార్జున పోస్టు

టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. "రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్టులు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.




# పోంగల్ స్పెషల్...... జైలర్-2 టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన జైలర్-2 టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.



# దేవరకొండతో క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ

రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో కలిసి వీడి12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.



# గేమ్‌ఛేంజర్‌పై నేను సంతృప్తిగా లేను : శంకర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్. ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.



# మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత

ప్రముఖ నటుడు మోహన్‌బాబు రెండో తనయుడు మంచు మనోజ్ బుధవారం తిరుపతిలోని మోహన్‌బాబు వర్సిటీకీ భార్య మౌనికతో కలిసి చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి సతీసమేతంగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మనోజ్ దంపతులకు ఆయన అభిమానులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం అభిమానులతో కలిసి ఊరేగింపుగా మోహన్‌బాబు వర్సిటీకి బయలుదేరారు. వర్సిటీకీ మంచు మనోజ్ వస్తున్నారన్న సమాచారంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. వర్సిటీకి చేరుకున్న మనోజ్‌కు పోలీసులు అడ్డుకున్నారు. కోర్టు ఆదేశాలు ఉన్నందున లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పడంతో మనోజ్ వెనుదిరిగి నేరుగా నారావారిపల్లెకు చేరుకున్నారు. అక్కడ భార్య మౌనికతో కలిసి మంత్రి లోకేష్‌తో సమావేశమయ్యారు. మంత్రితో ఏం చర్చించారన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. గత కొన్ని రోజులుగా మంచు కుటుంబంలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com